
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 338 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం మార్చి 16, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur



## రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

- అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు
- ప్రజలకు మేలు జరగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన
- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 15(తెలుగు వెలుగు):** ప్రజా ప్రతినిధుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందే విధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలను వారి సీనియారిటీ ప్రకారం ఏడాదిలోగా వంద శాతం చెల్లిస్తామని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన ప్రాధాన్యతతో ముందుకు వెళుతోందని, అందుకు ప్రజా ప్రతినిధులతో పాటు ఉద్యోగులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ చేసిన ప్రసంగంపై రెండు రోజులుగా సాగిన చర్చకు శాసనమండలి, శాసనసభల్లో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమాధానం ఇచ్చారు. ప్రభుత్వానికి వచ్చే సహేతుకమైన సలహాలను తప్పకుండా స్వీకరిస్తామని చెప్పారు. వాస్తవాలను వివరిస్తూ పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వం జవాబుదారిగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన 15 నెలలుగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాల ప్రాతిపదికగానే ఆయా అంశాలను గవర్నర్ ప్రసంగంలో చేర్చాం, గవర్నర్ ప్రసంగంపై సభలో వచ్చే సూచనలు, సలహాలను బడ్జెట్‌లో ప్రతిబింబించే ప్రయత్నం చేస్తాం, అబద్ధాల ప్రాతిపదికన ప్రభుత్వాన్ని నడుపదలుచుకోలేదు. ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా, పెట్టుబడులను తెచ్చి, వీలైనంత మేరకు సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారదర్శక పరిపాలనను తీసుకురావాలన్న తాపత్రయంతో ఆలోచనలు చేస్తున్నాం. రాష్ట్రానికి ఉన్న అప్పులు, ఆదాయ వివరాలను తెలియజేస్తూ, ఆదాయ వనరులను పెంచుకోవడానికి ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తూ పనిచేస్తున్నామని చెప్పారు. వివరాలు 2లో

## ఓటర్-ఆధార్ కార్డు సీడింగ్‌పై సీఈసీ చర్చలు



**న్యూఢిల్లీ,మార్చి 15(తెలుగు వెలుగు):** ఓటరు ఐడీల్లో జరిగిన అవకతవకల ఆ సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి, లెజిస్లేటివ్ సెక్రటరీతో పాటు యూఐడీఏఐ సీఈవోతో భేటీకానున్నారు. ఓటరు ఐడెంటిటీ కార్డును.. ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలన్న అంశంపై చీఫ్ ఎలక్షన్ కమీషనర్ నిర్ణయం తీసుకోనున్నారు. ఎలక్టోరల్ డేటాలో జరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టే ఆలోచనతో ఓటరు -ఆధార్ కార్డు సీడింగ్ గురించి చర్చించను న్నారు. అయితే వాలంటరీ పద్ధతిలో ఆధార్ డేటాబేస్‌తో ఓటరు ఐడీలను సీడింగ్ చేసే అవకాశం ఇప్పటికే ఉన్నది. కానీ అక్రమాలు ఎక్కువ అవుతున్న నేపథ్యంలో.. ఈ ప్రక్రియను కచ్చితంగా పాటించే రీతిలో చర్యలు చేపడుతున్నారు. ఉడాయ్ సీఈవోను కూడా చీఫ్ ఎన్నికల అధి కారి ఈ అంశంపై కలవనున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో .. ఓటరు రోల్స్‌లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ ఓటర్ జాబితాలను మార్చేసినట్లు ఆమ్ ఆద్మీ ఆరోపించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీఐ తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

### విమానాశ్రయాల తరహాలో

## బేగంపేట రైల్వే స్టేషన్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- స్టేషన్‌లో పునరాభివృద్ధి పనులు ప్రారంభం



**హైదరాబాద్, మార్చి 15(తెలుగు వెలుగు):** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి బేగంపేట రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. త్వరలోనే బేగంపేట రైల్వే స్టేషన్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. మరో 10 శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, విమానాశ్రయాల తరహాలో రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రూ.26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నాయని, మరో రూ.12 కోట్లతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా దశల వారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్‌కు వస్తే ముక్కు మూసుకొని రావాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛభారత్ ద్వారా స్వచ్ఛ రైల్వేస్టేషన్ పేరుతో వినూత్న మార్పులను తీసుకొచ్చారని గుర్తు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్‌ని కూడా వివరాలు 2లో



## కడియం రాజీనామ యోచన..! ?

- ఉపఎన్నికకు రంగం సిద్ధం - స్పీకర్ అనర్హుడిగా ప్రకటించకముందే... - పరువు పోకుండా రాజీనామా చెయ్యాలని నిర్ణయం ... - ఉప ఎన్నిక కోసమే, స్టేషన్ ఘన్‌పూర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్న రేవంత్ ... - సీఎం పర్యటనకు సొంత పార్టీ ఇంచార్జ్, మహిళా నాయకురాలిని ఆహ్వానించని కడియం... - ఉపఎన్నికల్లో కడియంకు సీట్ ఇస్తే, మద్దతు ఇచ్చేది లేదు.. - తెగేసి చెప్పిన కాంగ్రెస్ కార్యకర్తలు - పార్టీ మారి వచ్చి మాపై పెత్తనం చెలాయిస్తున్న కడియంకు బుద్ధి చెపుతామని హెచ్చరిక... - బీఆర్ఎస్ రాజయ్యకి పరోక్ష మద్దతు ఇచ్చే ఆలోచనలో స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ కార్యకర్తలు ....

## అసెంబ్లీలో పల్లా X భట్టి



**హైదరాబాద్, 15(తెలుగు వెలుగు):** తెలంగాణ శాసన సభలో శనివారం వాడీవేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండి పడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకార పూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు వివరాలు 2లో



## జన జీవనంలోకి మావోయిస్టులు

- భద్రాద్రి పోలీసుల ఎదుట 64 మంది లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 15(తెలుగు వెలుగు):** తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టు పార్టీలో పని చేసే 64 మంది భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ కార్యాలయంలో లొంగిపోయారు. వీరిలో ఏసీఎం సభ్యులు సహా పార్టీ సభ్యులు ఉన్నారు. పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు ఆకర్షితులై పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి వివరాలు 2లో

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్, 15(తెలుగు వెలుగు):** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు



**హైదరాబాద్, 15(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు వివరాలు 2లో

## విమానాశ్రయాల తరహాలో బేగంపేట రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

అధునాతనంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నామని, బేగంపేట రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళలే ఉద్యోగులు ఉండేలా చూస్తామని అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తది ఏమీ కాదని, కేంద్ర ప్రభుత్వం బలవంతంగా తమపై హిందీ రుద్దుతోందని దుష్ప్రచారం చేస్తున్నారని కిషన్?రెడ్డి పేర్కొన్నారు. ఏ ఒక్కరిపై కూడా బలవంతంగా హిందీని రుద్దే ప్రయత్నం చేయలేదని, ఏ భాష కావాలంటే అందులో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలో డబ్ చేసి రూ.కోట్లు లాభాలను నిర్మాతలు పొందుతున్నారని, వాళ్లకా లాభాలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భాష పేరుతో దేశాన్ని విభజించాలని చూడటం సరికాదని అన్నారు. సీఎంగా స్టాలిన్ ఏం చేశాడో చెప్పి తమిళనాడు ప్రజల్ని ఓట్లు అడగాలని కోరారు. ఆయనేం చేయలేదు కాబట్టే భాష పేరు మీద దుష్ప్రచారం చేస్తూ ఎన్నికలు దాటేయాలని చూస్తున్నారని అన్నారు. పునర్విభజనకు సంబంధించి 2009 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి విధానాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కొత్త విధానం రాలేదని, డీ లిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు.

## పసుపు ధరలు పెంచి రైతులను ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్‌ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.రాష్ట్రంలో పసుపు రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సీజన్ ప్రారంభం నుంచే సరైన గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్న పరిస్థితి. అంతేకాకుండా మార్కెట్‌లో దోపిడీకి అంతేలేకుండా పోయింది. చాలా ఏళ్ల నుంచి పసుపు సాగు చేస్తున్నప్పటికీ ఇల్లాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని రైతులు వాపోతున్నారు. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ రైతులు రో÷-డడెక్కి ధర్నాలు కూడా చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని.. పసుపుకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## జన జీవనంలోకి మావోయిస్టులు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దీనికి జిల్లా ఎస్పీ, సీఆర్?పీఎఫ్? వారు సంయుక్తంగా కృషి చేశారని అన్నారు. లొంగిపోయిన 64 మందిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.16 లక్షలు అందజేశారు. పునరావాసంతో పాటు పని, భూమి కల్పిస్తామని ఐజీపీ హామీ ఇచ్చారు. తెలంగాణ సరిహద్దులో ఇంకా 95 మందికి పైగా మావోయిస్టులు ఉన్నారని సమాచారం ఉందని, వారు కూడా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఎస్పీ, సీఆర్?పీఎఫ్? సిబ్బంది, పోలీస్ సిబ్బందిని ఐజీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈరోజు మాకు ముఖ్యమైన రోజు. 64 మంది మావోయిస్టులు వారి ఉద్యమాన్ని వదిలేసి, జన జీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. వీరిలో 48 మంది పురుషులు, 16 మంది స్త్రీలు ఉన్నారు. లొంగిపోయిన వారందరికీ ఒక్కొక్కరికి రూ.25,000 చొప్పున ఇస్తున్నాం. మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరుతున్నామని ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి:ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్, మార్చి 15(తెలుగు వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సిఎం కె.చంద్రశేఖర్‌రావు నుద్దేశించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీ కె.కవిత డిమాండ్ చేశారు. శనివారం శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం కెసిఆర్‌పై ఉపయోగించిన మాటలను ముఖ్యమంత్రి వెనక్కి తీసుకోవాలని సూచించారు.



మనమంతా కర్మ సిద్ధాంతాన్ని నమ్మేవాళ్లం, ఇవాళ ఏం చేస్తామో మళ్ళీ అది మనకు వాపస్ వస్తుంది, గత ఐదారేండ్లు కాంగ్రెస్ వాళ్లు చేసిన పనే తిరిగి వాళ్లకు చుట్టుకుంటున్నది అని కవిత వ్యాఖ్యానించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూధనా చారికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని ఆమె విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హుందాగా రాజకీయాలు చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగించిన భాషను తాము ప్రయోగించలేమన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తా...

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎంత చిత్తశుద్ధితో చేశామన్నది చెప్పారు. బీసీ కులగణన అవసరం, ఆవశ్యకత, జరిగిన తీరును సమగ్రంగా వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఒక ప్రాతిపదిక కావాలని, అందుకోసం చిత్తశుద్ధితో కులగణన చేశామని వివరించారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. తెలంగాణలో వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రైతులను రుణ విముక్తులను చేయాలని రెండు లక్షల రుణ మాఫీ చేశాం. అలాగే, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పంట కొనుగోలు, సన్నవడ్లకు బోనస్, రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు కమిషన్ ఏర్పాటు వంటి రైతులకు తోడ్పాటును అందించే కార్యక్రమాలను సోదాహరణగా వివరించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేసిన చర్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. విభజన తర్వాత రాష్ట్ర నీటి వాటా సాధనకు ఎలాంటి ప్రయత్నాలు చేసిందీ వివరించారు. తెలంగాణకు న్యాయబద్ధంగా దక్కాల్సిన నీటి వాటా కోసం చేస్తున్న ప్రయత్నాలు, పోరాటాలను తెలిపారు. గత పదేళ్ల కాలంలో నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ వాటా దక్కించుకోవడంలో ఎలా విఫలమైందీ ప్రాజెక్టుల వారిగా ముఖ్యమంత్రి వివరించారు. మహిళల సాధికారత కోసం చేపట్టిన పనుల ఒక్కొక్కటిగా సమగ్రంగా వివరించారు. అలాగే గత పదేండ్లలో విద్యా రంగ పరిస్థితులను విడమరుస్తూ, విద్యా రంగ అభివృద్ధికి 15 నెలలుగా ప్రజాప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సభముందు ఆవిష్కరించారు. పదేళ్లుగా నిర్వీర్యం చేసిన యూనివర్సిటీలను తిరిగి జీవం పోయడానికి చేసిన ప్రయత్నాలను చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించని పరిస్థితులను అధ్యయనం చేసి సాంకేతిక నైపుణ్యం పెంచాలన్న ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ప్రత్యేకంగా యూనివర్సిటీ స్థాపన, క్రీడాభివృద్ధికి ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా దేశాలతో ఒప్పందాలు, దశాబ్దాలుగా మూస పద్ధతిలో నడుస్తున్న ఐటీఐలను ఆధునిక సాంకేతికత జోడించి ఏటీసీలుగా మార్చుతున్న విధానాలను తెలియజేశారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్ట దిగజారిందని చెబుతూ దాని ప్రతిష్టను కాపాడటానికి తీసుకున్న చర్యలను తెలియజేశారు. పేపర్ లీకేజీలతో అప్రతిష్టపాలైన పరిస్థితి నుంచి ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ పోటీ పరీక్షలను నిర్వహిస్తూ, ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 57 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్రానికి లేదన్నారు. తెలంగాణ నిరుద్యోగ రేటు కూడా తగ్గిందని గణాంకాలు వివరించారు. విద్యా రంగాన్ని పట్టించుకోని కారణంగా గత పదేండ్లలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు తగ్గిపోయిందని, ఆ పరిస్థితిని చక్కదిద్దడానికి డీఎస్సీ నిర్వహించి 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం, పదోన్నతులు కల్పించడం, బదిలీల ప్రక్రియ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. పాఠశాలలను మెరుగుపరచడానికి అవసరమైతే చట్ట సభల్లో ప్రత్యేకంగా చర్చ చేసి అవసరమైన చర్యలను తీసుకుందామని అన్నారు. పూర్తి నిర్లక్ష్యంలోకి నెట్టబడిన గురుకులాల్లో ఏండ్ల కొద్ది పెంచని డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని చెప్పారు. నిరంతరం రాష్ట్ర రక్షణలో నిమగ్నమవుతున్న పోలీసు కుటుంబాల పిల్లల కోసం సైనిక్ స్కూల్ తరహాలో ప్రత్యేక స్కూల్‌ను ప్రారంభించడం వంటి అనేక చర్యలను వివరించారు. రాష్ట్రం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తుందని, దేశ ప్రధానమంత్రి గారితో సహా ఢిల్లీ వెళ్లి అనేక మంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన ప్రాజెక్టులు, నిధుల గురించి అడిగిన వివరాలను సభ ముందు పెట్టారు. ఏఏ మంత్రులను కలిసిందీ ఏ ఏ ప్రాజెక్టుల కోసం సహకరించాలని కోరిందీ విడమరిచారు. హైదరాబాద్ చారిత్రాత్మక లాల్ దర్వాజ ఆలయ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుంచి రూ.20 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. ఇటీవలే ఉస్మానియా ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన విషయాన్ని చెప్పారు. వరంగల్‌కు విమానాశ్రయం సాధించినట్టుగానే ఆదిలాబాద్, రామగుండం, నిజామాబాద్ విమానాశ్రయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. 2022 లో ఉభయ సభల్లో గవర్నర్ గారి ప్రసంగం లేకుండానే బడ్జెట్ సమావేశాలను ప్రారంభించారని, 2023 బడ్జెట్ సమావేశాల సందర్భంగా కూడా అలాంటి ప్రయత్నం జరగ్గా, న్యాయస్థానం జోక్యంతో విధిలేని పరిస్థితిలో గవర్నర్ ప్రసంగానికి అప్పటి ప్రభుత్వం అనుమతినిచ్చిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. రాజ్యాంగ సంస్థలైన కేంద్రం, గవర్నర్, న్యాయ వ్యవస్థ, ఎన్నికల వ్యవస్థ... రాష్ట్రాలు అన్నింటితో సత్సంబంధాలను ఏర్పాటు చేసుకుని వ్యవస్థలను గౌరవించుకోవాలని చెప్పారు. ప్రజాస్వామిక సంప్రదాయాలకు కట్టుబడి తమ ప్రభుత్వం నిర్వహిస్తున్న శాసనసభ సమావేశాల్లో సూచనలు, సలహాలు ఇచ్చిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## కడియం రాజీనామ యోచన..! ?

**• ఉపఎన్నికకు రంగం సిద్ధం • స్పీకర్ అనర్హుడిగా ప్రకటించకముందే... • పరువు పోకుండా రాజీనామా చెయ్యాలని నిర్ణయం ... • ఉప ఎన్నిక కోసమే, స్టేషన్ ఘన్‌పూర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనన్ను రేవంత్ ... • సీఎం పర్యటనకు సొంత పార్టీ ఇంచార్జ్, మహిళా నాయకురాలిని ఆహ్వానించని కడియం... • ఉపఎన్నికల్లో కడియంకు సీట్ ఇస్తే, మద్దతు ఇచ్చేది లేదు.. • తెగేసి చెప్పిన కాంగ్రెస్ కార్యకర్తలు • పార్టీ మారి వచ్చి మాపై పెత్తనం చెలాయిస్తున్న కడియంకు బుద్ధి చెపుతామని హెచ్చరిక... • బీఆర్ఎస్ రాజయ్యకి పరోక్ష మద్దతు ఇచ్చే ఆలోచనలో స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ కార్యకర్తలు ....**



తెలంగాణ తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి(గున్నాల అనిల్ రెడ్డి): బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు అనర్హత వేటు భయం పట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు చివరి దశకు చేరుకుంది. ఫిరాయించిన ఎమ్మెల్యేల మీద వేటు వేయడానికి ఇంకా ఎన్ని రోజులు కావాలని సుప్రీంకోర్టు ఇప్పటికే రెండు సార్లు తెలంగాణ స్పీకర్‌ని ప్రశ్నించింది . ఈ విషయంలో అనర్హత తప్పదని, ఉపఎన్నికలు రావడం తథ్యం అని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గట్టిగా గొంతెత్తుతుంది. ఈ క్రమంలోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామాకు సిద్ధమైనట్లు తెలిసింది సుప్రీంకోర్టు అనాహత వెయిట్ వేయకముందే స్పీకరు తన నిర్ణయం తీసుకోకముందే రాజీనామా చేస్తే బాగుంటుందని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది ఇదే తరహాలో మిగతా 9 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారా అన్న ప్రశ్న దావలంల ఎక్కడ చూసినా చర్చలు మొదలయ్యాయి లేక ఎమ్మెల్యే లు సుప్రీంకోర్టు అన అర్హత వేటు వేసినదాకా ఉంటారా ఉంటారా స్పీకర్ నిర్ణయం వరకు వేచి ఉంటారా సుప్రీంకోర్టు అనహర్వత వేయకముందే కడియం శ్రీహరి బాటలోనే విరు కూడా రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్తారా కోర్టు ఏ నిర్ణయం తీసుకోక ముందే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్తే తమ కనీస పరుగులు దక్కించుకున్న వారు అవుతారని కొంతమంది అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఎవరు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూద్దాం.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే కృష్ణా జలాలపై చర్చ పెడదాం

**• కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్**

**హైదరాబాద్, మార్చి 15(తెలుగు వెలుగు):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినప్పుడే కృష్ణా జలాలపై చర్చ పెడదామని అన్నారు. తాము తప్పు మాట్లాడినట్లు తేలితే క్షమాపణలు చెప్పేందుకు కూడా సిద్ధమని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్‌కు రూ.54.84 లక్షల జీతం ఇచ్చారని.. కానీ ఇప్పటి వరకు కేసీఆర్ రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని తెలిపారు. రోజా ఇంట్లో కేసీఆర్ రొయ్యల పులుసు తిని.. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఒక్కసారి రొయ్యల పులుసు పెడితేనే రాయలసీమను రతనాల సీమ చేస్తా అని అన్నారని.. కానీ గుండెల్లో పెట్టుకుని మహబూబ్‌నగర్ ప్రజలు రాజకీయ భిక్షపెడితే గుండెల మీద తంతారా అని, ఎంపీగా గెలిపించిన పాలమూరు ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే సాగర్‌కు సీఆర్‌పీఎఫ్ బలగాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. అప్పుడు సైలెంట్‌గా ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబడుతోందంటూ రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా నీటి విషయంలో రాష్ట్రానికి మరణశాసనం రాశారన్నారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచారని గుర్తుచేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి తీసుకోవాల్సిన నీళ్లను శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా తీసుకుంటామన్నది నిజం కాదా అని నిలదీశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఉమ్మడి రాష్ట్రంలోనే 20 కి.మీ మేర పూర్తి చేశారని తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రాజెక్ట్ పనులే చేపట్టలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సానుభూతి చూపించాల్సిన బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారంటూ మండిపడ్డారు. 'మీ స్ట్రేచర్ గురించి ఉన్న ఆలోచన స్టేట్ ఫ్యూచర్ మీద లేదా. బీఆర్ఎస్ ఇప్పుడు మార్చురీలో ఉందని అన్నా.. తప్పేముంది. నేను కేసీఆర్‌ను కించపరిచినట్టు కేటీఆర్, హరీష్ రావు విమర్శిస్తున్నారు. కేసీఆర్ వందేళ్లు జీవించి ప్రతిపక్షంలోనే ఉండాలని కోరుకుంటున్నా' అంటూ సీఎం వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వ్యవస్థలు ఏర్పడ్డాయని సీఎం అన్నారు. 2022 బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం లేకుండానే ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రభుత్వాలు వ్యక్తుల ఆస్తి కాదన్నారు. బలహీనవర్గాలకు చెందిన మహిళా గవర్నర్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం అవహేళన చేసిందంటూ వ్యాఖ్యలు చేశారు సీఎం. కేసీఆర్‌పై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం ప్రసంగాన్ని వినబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. బీఆర్ఎస్ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సున్నానే మిగులుతుందంటూ ఎద్దేవా చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన అంశాలే గవర్నర్ ప్రసంగంలో ఉంటాయని తెలిపారు. కనీస అవగాహన లేకుండా విపక్ష నేతలు మాట్లాడుతున్నారన్నారు.

## అసెంబ్లీలో పల్లా X భట్టి

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు.**2 లక్షల మంది విద్యార్థులు బడి మానేశారు: పల్లా రాజేశ్వర్‌రెడ్డి..** గత ప్రభుత్వ హయాంలో (2014- నుంచి 2023 వరకు) 30మందికి పైగా వీసీలను నియమించినట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించా రు. దాదాపు 2లక్షల మంది విద్యార్థులు ఎం దుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం : హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్ల సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## వాస్తవాలు చెబితే బిఆర్ఎస్ తట్టుకోవడం లేదు

**• అందుకే ఆగీ చేయాలని చూస్తున్నారు: మంత్రి సురేఖ**



**హైదరాబాద్, మార్చి 15(తెలుగు వెలుగు):** తెలంగాణ శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల తీరుపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవాలను తెలుసుకోవడానికి బీఆర్ఎస్ భయపడుతోందని, ప్రజల ముందు తాము చేసిన తప్పులు బయటపడుతాయనే భయంతోనే అసలు విషయాలను దాచిపెట్టాలని ప్రయత్నిస్తున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో అడ్డుపడుతూ బీఆర్ఎస్ సభ్యులు అనవసరంగా అర్థం లేకుండా వ్యవహరించడం సబబు కాదని, ప్రజలు ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని అన్నారు. 'బీఆర్ఎస్ సభ్యులు నిజాలను తెలుసు కోవాలంటే భయపడుతున్నారు. వారికీ వాస్తవాలు ఎదుర్కొనే ధైర్యం లేదు. అందుకే అసలు విషయాలను వినకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు,' అని కొండా సురేఖ అన్నారు. 'సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించడం సరైంది కాదు. నిరసన తెలుపాలంటే వాకౌట్ చేసి వెళ్లాలి, కానీ సభలోనే అరుస్తూ నినాదాలు చేయడం అసంబద్ధం. ఇది అసలు ప్రజాస్వామ్యానికి తగిన విధానం కాదని ఆమె అన్నారు.అంతకుముందు, సీఎం రేవంత్ రెడ్డి శాసన మండలిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు విస్తృతంగా నినాదాలు చేశారు. దీంతో అసెంబ్లీలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక విషయాలను ప్రజలకు వివరించేందుకు ప్రయత్నించారు. అయితే, ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది.'నిజాలను దాచిపెట్టాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు. సభను అడ్డుకునే ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు,' అని కొండా సురేఖ హెచ్చరించారు. 'ఇకనైనా బీఆర్ఎస్ సభ్యులు తమ వైఖరిని మార్చుకోవాలి. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సభా విధులను కాపాడాలి.' అని ఆమె అన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం,
16 మార్చి 2025





బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు, రాజేశ్వర్ రావు దేశపాండే గారు, రాజశేఖరరెడ్డి, సుభాష్ రెడ్డి, భాస్కర్, ప్రసాద్, ప్రవీణ్, ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది

## స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నిక



స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఎన్నికయిన సందర్భంగా మొదటి సారి ఈరోజు గచ్చిబౌలి లో ఉన్న వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి రామచంద్రాపురం డివిజన్ లో అభివృద్ధి గురించి ముందు కన్నా ఇంకా ఎక్కువగా సహకరించి,డివిజన్లో ఉన్న ప్రధానసమస్యలు అన్ని తొలగిపొయ్యేవిధంగా నిధులు సమకూర్చాలి అని రామచంద్రాపురం కార్పొరేటర్ బురుగడ్డ పుష్పనగేష్ గారు జెడ్సి గారితో చేర్చించి తెలుపడం జరిగింది.డివిజన్ లో ఉన్న మీట్ మార్కెట్,ఫంక్షన్ హాల్,రాయ సముద్రం చెరువు అభివృద్ధి గురించి ప్రధానంగా స్టాండింగ్ కమిటీ మీటింగ్ లో చేర్చించి నిధులు మంజూరు అయ్యేవిధంగా చేస్తా అని కార్పొరేటర్ గారు తెలుపడం జరిగింది.

## సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్మికులకు ఫలహారం, మజ్జిగ మంచినీళ్ళ బాటిల్ల పంపిణీ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** సత్యం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ, జగద్గిరిగుట్ట దగ్గర, జిహెచ్ఎంసి కార్మికులకి, శనివారం ఉదయం ఫలహారం, మంచినీళ్ళ బాటిల్స్, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాజం కోసం కష్టపడే ప్రతి వ్యక్తికి మా ట్రస్ట్ తరపున ఎప్పుడు అండగా నిలబడతామని చెప్పారు. అలాగే నిరుపేదలకు, అభాగ్యులకు చేయూతనందిస్తూ సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృత పరుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఇన్చార్జీలు అరవింద్, రమాదేవి మరియు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద మృతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని ఈరోజు తేదీ 15 325 నాడు ఉదయం 10 గంటల సమయంలో హాకీమ్ పోశెట్టి తండ్రి వీరప్ప వయస్సు 52 సంవత్సరాలు నివాసము మద్దికుంట అను అతడు భిక్షాటన చేయుచు మద్యం నాకు అలవాటు పడి అక్కడక్కడ తిరుగుతూ అడుక్కొని తిరుగుతుండేవాడు తేదీ 8.3.2025 నాడు సాయంత్రం నాలుగు గంటల సమయంలో అనారోగ్య కారణాలతో ఉన్నందున తన తమ్ముడు హకీమ్ రాములు హాస్పిటల్లో చూపించి సదాశివపేట దర్గా దగ్గర వదిలిపెట్టి వెళ్ళగా ఈరోజు తేదీ 15 3 2025 నాడు ఉదయం అందాజు 9 గంటల సమయంలో గ్రామానికి చెందిన మచ్కురి రాముల ద్వారా సూరారం గ్రామ శివారులో మామిడి తోట వద్ద చనిపోయి పడి ఉన్నాడు అని తెలియగా ఫిర్యాదు అక్కిం రాములు నివాసము మద్దికుంట అనునాథుడు వెళ్లి చూడగా తన తమ్ముడైన హకీం పోశెట్టి అనారోగ్యం కారణంతోను ఆహారం లేకను ఎండ దెబ్బకు చనిపోయినట్టు అనిపించుచున్నది అని ఫిర్యాదు రాగా అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనన్నది శ్రీ ఎం మహేష్ గౌడ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సదాశివపేట పిఎస్

## బీసీలకు మద్దతు సినీ యాక్టర్ సుమన్ కలిసిన బీసీఐకి వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు



రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్ మరియు సంధన వేణి మహేందర నాథ్ యాదవ్ సౌధాని భూమన్న యాదవ్ ఈ సందర్భంగా బీసీలకు మద్దతుగా అండగా ఉంటానని సినీ హీరో సుమన్ గారు మాట్లాడుతూ బీసీలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీల బలోపేతానికి నేను అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్లో బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కల్పనకై మీ మద్దతు కావాలని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ మేము సైతం బీసీలకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నాము బీసీల హక్కులకై పోరాటంలో భాగస్వాములమైతామని అన్నారు నాయకులు టీఎస్ జిఎం టీవీఎస్ రాష్ట్ర సలహాదారి జాతీయ బీసీ కౌన్సిల్ మెంబర్ మహేంద్ర నాథ్ యాదవ్ సర్పంచుల ఫోరం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవులు పాల్గొన్నారు

## నిజాంపూర్ (కే) పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం సదాశివపేట మండలం నిజాంపూర్( కె) ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీన అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది.విద్యార్థులు వారికి నచ్చిన మరియు వారు కలలు కనే వృత్తులకు సంబంధించిన దుస్తులను ధరించి కొందరు, నచ్చిన జంతువుల ముఖాలను సూచించే మాస్కులు ధరించి మరికొందరు విద్యార్థులు పాఠశాలకు వచ్చారు.సమావేశంలో విద్యార్థులు పుస్తక పఠనాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంటి వద్ద తమ పిల్లల అభిరుచిని ఇష్టాన్ని తెలుసుకొని వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించాలని, అభినందించాలని విన్నవించారు. అదేవిధంగా తమ పిల్లలని వేరే పిల్లలతో పోల్చవద్దని,ఎవరి గొప్పతనం వారికి ఉంటుందని అన్నారు. మరియు విద్యార్థుల ప్రగతిని తెలియజేశారు.అనంతరం తల్లిదండ్రుల యొక్క అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎర్ర మీనా, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు నవనీత ,సునీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా డాక్టర్ ఆది రెడ్డి




**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో(అనపర్తి) :** ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా అనపర్తి కి చెందిన డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి నియమితులయ్యారు. శనివారం కడపలో జరిగిన సమావేశంలో నియామక పత్రం ను నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్,కడప సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ కి ఏపీ స్టేట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల్లో వినియోగదారుల అవగాహన అవసరమని,మోసపూరిత కొనుగోలు పై ప్రజలు తగిన శ్రద్ధ వహించాలని నా వంతు కన్స్యూమర్ అవగాహన తీసుకురావడానికి కృషి చేస్తానని ఆదిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వైస్ చైర్మన్,స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల సురేష్ బాబు, తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ మెరుగు రాధాకృష్ణ గౌడ్, అనకాపల్లి జిల్లా చైర్మన్ హేమంత్ చరపాక తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య




**సంగారెడ్డి జిల్లా:** సదాశివపేట మండల పరిధిలోనిఈరోజు తేదీ 15. 3.2025 నాడు ఉదయం 9 గంటలకు ఫిర్యాది నిజాంపూర్ సాగర్ తండ్రి జగదీశ్వర్ వయస్సు 39 సంవత్సరాలు కులము ఆర్యవైశ్య వృత్తి వ్యాపారము నివాసం గాంధీచౌక్ సదాశివపేట అను ఆ తడు పిఎస్ కు వచ్చి ఫిర్యాదు చేయనైనది ఏమనగా తన దగ్గర పని చేయు సంజు కుమార్ తండ్రి బండెప్ప రాజేశ్వర్ వయసు 32 సంవత్సరాలు కులం లింగాయత్ వృత్తి కూలి పని నివాసము దొంగర్గావ్ కమలాపూర్ తాలూకా గుల్బర్గా జిల్లా కర్ణాటక అనునాథుడు నిన్న తనతో పని చేయు వారితో కలిసి హెూలీ చేసుకున్న అనంతరం త్రాగిన మైకంలో గొడవ చేసి రోడ్డుపై గట్టిగా అరిచి న్యూసెన్స్ చేయగా తనను పనిలో పెట్టించిన తనతో పాటు పని చేయు రమేష్ మృతుడు సంజు కుమార్ ను అలా చేయవద్దని మదలించగా ఇటి విషయమై మన స్థాపానికి గురిఐ నిన్నటి నుంచి కనబడకుండా పోయి ఈరోజు తేదీ 15 325 నాడు ఉదయం అందాజ ఏడు గంటల సమయంలో వారు ఉంటున్న సదాశివపేట పరిధిలోగల సాగర్ సిమెంట్ కడీల షెడ్డు వెనకాల గల సర్కార్ తుమ్మ చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు అని ఫిర్యాదు మీరు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది శ్రీ ఎం మహేష్ గౌడ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సదాశివపేట పిఎస్

## శేరీలింగంపల్లి జోనల్ కార్యలయంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సుమారు 2 కోట్ల కొత్త ప్రతిపాదన పనుల గురుంచి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతి



శేరీలింగంపల్లి జోనల్ కార్యలయంలో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సుమారు 2 కోట్ల కొత్త ప్రతిపాదన పనుల గురుంచి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇయడం జరిగింది.భారతీనగర్ డివిజన్ లోని బొంబాయ్ కాలనీ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో కాంపౌండ్ వాల్ నిర్మాణం,రైతు బజార్ పార్కింగ్ ప్రాంగణం లో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, మ్యాక్ సొసైటీ కాలనీ లో కాంపౌండ్ వాల్ నిధులు విడుదల చేసి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు.అదేవిధంగా హెచ్ఐజి కాలనీ మరియు ఎల్.ఐ.జి కాలనీ లో సి.సి రెడ్లు, ఎల్ఐజి కాలనీ కమ్యూనిటీ హాల్ రోడ్డు ప్రక్కన వాటర్ డ్రెయిన్ పనులకు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది.దానికి సానుకూలంగా స్పందించి త్వరలో పనులను పరిశీలించి మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు.అలాగే డివిజన్ లో పరిశుభ్రత,స్వాచ్ ఆటోల గురుంచి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ప్రతి రోజు తగిన శ్రద్ధ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి అని కోరారు.అలాగే బి. డి.ఎల్ కాలనీ ఓపెన్ జిమ్ పరికరాలు రిపేర్ చేయాలని,సర్కిల్ 22 కి ట్రి పృన్నింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని అని కోరారు.వారు త్వరలో అన్ని మంజూరు చేసే విధంగా చూస్తానని హామి ఇవ్వడం జరిగింది.

## సంగారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనానికి యత్నం..





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సస్పెండ్ ను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి సూచనలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు... రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ... ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎత్తి చూపుతే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నారని ఆర్ఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి ఆరోపించారు..ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిలదీస్తే కక్షపూరితంగా ఎమ్మెల్యేలను సస్పెండ్ చేస్తున్నారని బిఆర్ఎస్ యువ నాయకులు శ్రవణ్ రెడ్డి ఆరోపించారు .ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై వెంటనే సస్పెన్షన్ ను ఎత్తివేయాలి డిమాండ్ చేశారు.బీజేపీ ,కాంగ్రెస్ చీకటి ఒప్పందం తో బి ఆర్ ఎస్ పై కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారుకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నర్సింలు, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, పాండు రంగం, అజీమ్, విఠల్, ఆంజనేయులు, సమీ, శేఖర్, పరుశురాం,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## 17 నుండి శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం వార్షికోత్సవాలు

- ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట/ సదాశిపేట పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో గల శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గురుగుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఆటిపాముల ఆనంద్, సహాయ కార్యదర్శి మంబిగారి ఆంజనేయులు, కోశాధికారి బూస శేఖర్, ఉపాధ్యక్షులు బోయిని జగదీశ్వర్ లు తెలిపారు. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు మహిళలచే 108 కలశంల తో ఊరేగింపు, ధ్వజారోహణం, గోపూజ, విగ్నేశ్వర పూజ, గణపతి హెూమం, మంగళవారం ఉదయం 8 గంటలకు నుండి ఆవాహిత దేవత పూజ, మన్యుసూక్త హెూమము, మంత్ర హెూమాలు, సాయంత్రం కుంకుమార్చన బుధవారం నాడు ఉదయం 8 గంటల నుండి ఆవాహిత దేవత పూజ అష్టోత్తర శత కలశాలతో స్వామివారికి అభిషేకము, ఆవాహిత దేవత హెూమము, బలి ప్రదానము పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు జరగనున్నాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ హనుమాన్ స్వామి యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## నిరసన దీక్ష

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** శనివారం రోజున సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కలెక్టరెట్ దగ్గర ఐదవ రోజు నిరసనదీక్షలో పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగాపెద్ద గీత మాదిగ mms రాష్ట్ర నాయకురాలుమైసగల్ల బుచ్చేంద్ర మాదిగ MRPS సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,కాశీపురం ఆంజనేయులు MRPS సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుకోల్కుంద మోహన్ మాదిగ సదాశివపేట MRPS మండల అధ్యక్షుడు,MRPS బంగారి గారి జనార్ధన్ మాదిగ సదాశివపేట మండలం అధ్యక్షుడు,డిమింటి నరసింహులు మాదిగ,ఎర్ర శాంతయ్య, అంతయ్య పల్లి రాములు ఆత్మకూర్, పేరుపల్లి లక్ష్మణ్ మాదిగ ఆత్మకూర్ గ్రామ అధ్యక్షుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



ఆదివారం,
16 మార్చి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## నేడు శంకర్‌పల్లిలో మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పిలుపునిచ్చిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీమ్ భరత్



**శంకర్‌పల్లి తెలుగు వెలుగు:** అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట కలిపినందుకు నిరసనగా నేడు (ఆదివారం ఉదయం) శంకర్‌పల్లి మున్సిపల్, మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల, మున్సిపల్ ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని భీమ్ భరత్ కోరారు.

## అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్‌పల్లి:** అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. హైదర్ నగర్ లో శనివారం సాయంత్రం స్థానిక ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఎంఎల్ఏ మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసం లో ఉపవాసం ఉండి నియమ నిష్ఠలతో ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అల్లా దయతో అందరూ ఆయురాగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూకట్ పల్లి జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, టిఆర్ఎస్ నాయకులు సిందం శ్రీకాంత్, ఎర్రబల్లి సతీష్ రావు, శ్రీనివాస్, మొహమ్మద్ గౌస్,ఖలీల్, షకీల్ , షరీఫ్ బాయ్, హమీద్ భాయ్, నర్సింగ్ రావు, రాము, వెంకట్రావు, విష్ణు, హుస్సేన్, రషీద్. ఫెరోజ్ ఖాన్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్‌లో ఇఫ్తార్ విందు



తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి గారు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు కలిసి ఈరోజు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.తెలంగాణ ప్రాంతంలో ఇఫ్తార్ విందు అనేది హిందూ ముస్లింల ఐక్యతను ప్రదర్శిస్తూ ఒకరి మతాన్ని ఒకరు గౌరవిస్తారు. సోమిరెడ్డి గారు 20 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసింది. ఎన్నికల్లో 4000 కోట్లు మైనార్టీల సంక్షేమానికి ఇస్తామని చెప్పి గత బడ్జెట్లో 3000 కోట్లు పెట్టారు. అందులో 1000 కోట్లు కూడా ఇప్పటివరకు ఖర్చు చేయలేదు. ఖర్చుపెట్టిన డబ్బులు కూడా కేసీఆర్ గారు పెట్టిన మైనార్టీ గురుకులాల కోసం మాత్రమే ఇచ్చారు.మైనార్టీ యువకుల కోసం మహిళల కోసం ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదు. షాదీ ముబారక్ ఇప్పటివరకు ఇవ్వలేదు. ఇస్తానన్న తులం బంగారం మాటే లేదు. ఇమామ్, మౌజంలకు గౌరవ వేతనం పెంచుతామని చెప్పారు కనీసం కెసిఆర్ గారు ఇచ్చిన గౌరవ వేతనాన్ని కూడా ఇవ్వడం లేదు.

## భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

● క్యాప్ జాతీయ అధ్యక్షులు జెర్రిపోతుల పరశురామ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట లో కవి గాయకులు మాపల్లె శంకర్ అధ్యక్షతన నిర్వహించిన భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి ( క్యాప్స్ అనే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 26వ తేదిన చలో ఢిల్లీ కార్యక్రమం గోడ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యా ప్ అధ్యక్షులు డా"జెరిపోతుల పరశురామ్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్బిఐ ని సృష్టించి దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేసిన మహనీయుడు డా "బాబాసాహెబ్ అంబేద్కర్ అలాంటి మహనీయుని చిత్రాన్ని కరెన్సీ నోట్ల పై ముద్రిచాలని తమ న్యాయమైన డిమాండును కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకొని అమలు పర్చాలని డిమాండ్ చేసారు.అదే తరుణంలో గత 15 సంవత్సరాలనుండి జరుగుతున్నా ఈ పోరాటంలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీలో ఇప్పటికే 19 సార్లు ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించామని ఇక ఉపేక్షించేదిలేదని మార్చ్ 26 న తలపెట్టే వందలాది మంది కళాకారులతో తమ న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చుకునే దిశలో భాగంగా ధూంధాం నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమానికి వందలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్చరల్ కోఆర్డినేటర్ గ్యార యాకన్న,దళిత బహుజన నాయకులు రషీద్ భాయ్,భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ)మండల కార్యవర్గ సభ్యులు ఆకుబత్తి ప్రవీన్, నాయకులు మాచర్ల భద్రయ్య,కాంగ్రెస్ నాయకులు అల్వాల భాస్కర్, దౌపాటి మల్లేష్,తొండా వెంకన్న,పండి గణేష్,స్వామి,రమేష్,శ్రీను, నాని,తదితరులు పాల్గొన్నారు.



## భావవ్యక్తీకరణకు భాష ప్రధానం: తెలుగు భాష మనకు అమ్మ లాంటిది..

● మెదక్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్..





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 15 :** బావ వ్యక్తీకరణకు భాష ప్రధానమని తెలుగు భాష మనకు అమ్మలాంటిదని సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలో శ్రీ సాయి చైతన్య స్కూల్ నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సెర్మని లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. విద్యార్థులు పాఠశాల స్థాయిలో చదివే మాతృభాష మనకు నైతిక విలువలను బోధిస్తుందని క్రమశిక్షణతో కూడిన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుదల కోసం చేసే పరిశ్రమ స్వీకరించే విద్యార్థుల నైతిక విలువలను బట్టి వారి ఎదుగుదల ఉంటుందని అన్నారు.. విద్యార్థులకు చదువుకునే సమయంలో అనేక రకములైన ఇబ్బందులు ఉన్నప్పటికీ దృఢ సంకల్పంతో మనసా వాచా కర్మణా విద్యలోపట్టుదలతో కృషి చేసే విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుంటారని తెలిపారు.. జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎదగాలనే సంకల్పంతో ముందుకు సాగే వాళ్లకు విజయం తప్పక వరుస్తుందని తెలిపారు.. గ్రాడ్యుయేషన్ సెర్మని సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనిపించిన విద్యార్థులకు అభినందించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి డి వెంకటేశం పాఠశాల కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్.. భువనేశ్వర్ గౌడ్.. పట్కరి మహేష్.. ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## విజయ డైరీ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పాల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఏజెంట్లు






**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 15:** పెద్ద శంకరంపేట్.. పెద్ద శంకరంపేట మండలంలోని విజయ పాలకేంద్రం వారు గ్రామీణ ప్రాంతాలలోని ఏజెంట్లకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెద్ద శంకరంపేట లోని విజయ మిల్క్ పాలకేంద్రం వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఏజెంట్లు మాట్లాడుతూ ఇతర మండలాలలో విజయ మిల్క్ ఏజెంట్లకు పెండింగ్ బిల్లులు చెల్లించారని.. పెద్ద శంకరంపేట మండలంలోని ఏజెంట్లకు మాత్రం బిల్లులు చెల్లించకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు.. ఈ విషయమై విజయ మిల్క్ జిల్లా అధికారికి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా వెంటనే పెద్ద శంకరంపేట మండల విజయ డైరీ మిల్క్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఏజెంట్లు కోరుచున్నారు. లేనియెడల రైతులతో వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విజయ మిల్క్ ఏజెంట్లు పాల్గొన్నారు..

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్





**గుమ్మడిదల:** మండలం బొంతపల్లి గ్రామంలో ఈ నెల 19-03-2025 నుండి 27-03-2025 వరకు జరగబోయే శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవం వాల్ పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కాట శ్రీనివాస్ గౌడ్ గారిని మహోత్సవానికి పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు.

## యాదవ సంఘ బలోపేతమే లక్ష్యం: యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గన వేని మల్లేష్ యాదవ్



**కోరుట్ల మార్చి 15:** జగిత్యాల జిల్లాలో యాదవులం దరిని ఏకం చేసి జిల్లా యాదవ సం ఘాన్ని బలోపేతం చేయడమే ల క్ష్యంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవే ని మల్లేష్ యాదవ్, జిల్లా సలహా దారుడు తొట్ల చిన్నయ్య యాదవ్ అన్నారు.ఆరపేట గ్రామంలో గ్రామ యాదవ సంఘ సమావేశాన్ని నిర్వ హించి యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కుల సాధన సభ్య త్వాలతో సంఘ బలోపేతం సమ స్యల పరిష్కారం తదితర విషయా లు చర్చించి పలు నిర్ణయాలు తీసు కున్నారు.అనంతరం ఆరపేట యా దవ సంఘ సభ్యులు మొత్తం 19 మంది సభ్యత్వం తీసుకోగ వారికి సభ్యత్వ రసీదులను అందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, తొట్ల చిన్నయ్య యాదవ్ఈ కార్యక్రమం లోఆరపేట యాదవ సంఘ సభ్య లుసింగినవేణి రాజ య్య యాదవ్, పంతంగి రాజేందర్ యాదవ్,ఆసరి గంగ మల్లయ్య యాదవ్,గంగ మల్లేష్ యాద వ్,జాల చిన్న గంగారాం యాదవ్, గణేష్ యాదవ్, రాణి యాదవ్, లతికా యాద వ్ తదితరులు పాల్గొ న్నారు.




## ముస్లిం సోదరులకు అండగా కాంగ్రెస్ పార్టీ: బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఎప్పుడూ అండగా ఉంటుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని బేగంపేట డివిజన్లో శనివారం రోజున కాంగ్రెస్ కార్యకర్త ఫర్వేజ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలియ జేశారు. అల్లా అందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు ముస్లిం సోదరులు, కాంగ్రెస్ సీరియల్ నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి పరిరక్షణ:ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి) :** పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని పంచాయతీ విస్తరణాధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా పెదపూడి సర్పంచ్ కె కృష్ణమూర్తి, మండల నేతలు పుట్టా గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్న చౌదరి సారధ్యంలో చెత్త నుండి సంపద కేంద్రం గ్రామసభ నిర్వహించారు. మండల విస్తరణాధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యదర్శి ఉషారాణి సమక్షంలో చెత్త నుండి వద్ద జరుగుతున్న ప్రక్రియను ప్రజలకు వివరించారు వివరించారు. అదేవిధంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన క్యాన్సర్లు వస్తున్నాయని అన్నారు.అందరూ స్వర్ణాంధ్ర స్వఛ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయవలసి బాధ్యత అందరిపై ఉందని ఎంఎస్ఎన్ రెడ్డి అన్నారు.







బీరంగూడలో సుధాకర్ , శేఖర్ గార్లు నూతనంగా ఏర్పాటు చేసిన Sparex Car Decorsను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కేసు నమోదు

**బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కేసు నమోదు చూసినట్టు బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం సాయంత్రం మున్సిపల్ ఆఫీస్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేసినందుకు గాను నిరసనగా బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన విషయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ముచర్ల మల్లయ్య పిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బిఆర్ఎస్ నాయకులు సబ్బని అరుణ్, ఎండి అలీ, తాళ్లపెల్లి మల్లయ్య, కాంపెల్లి రాజం, మద్దెల గోపి, గోగర్ల సత్యనారాయణ, ధర్మేందర్, రంగ రమేష్, శ్రావణ్ తదితరుల పై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# వినియోగదారుల ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**తూర్పు గోదావరి మార్చి15:-** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా పూర్వ తూర్పు గోదావరి జిల్లాలో పేరొందిన వినియోగదారుల ఉద్యమ పితామహులుదివంగత పి ఎస్ ఆర్ కె తిమ్మాజీరావు హేజీబు సత్యనారాయణ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక రామారావు పేట గాయత్రి భవన్ లో సరిపెళ్ళ శ్రీరామ చంద్ర మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం నందు పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా యువకులు కృషి చేయాలని కోరారు. నగర గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు వినియోగదారుల రక్షణ చట్టం ప్రయోజనాలు హక్కులు బాధ్యతలు అంశం మీద వారిరువురికి అంకిత మిస్తూ ప్రత్యేకంగా ముద్రిస్తున్న పది వేల కాపీల పుస్తక ప్రతులను జూన్ నుండి ఉచితంగా పంపిణీ చేసే ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతుబజార్ మున్సిపల్ మార్కెట్ వినియోగ దారుల సంఘాలతో బాటుగా ఆగస్టు 15న 18మంది సీనియర్ సిటిజన్స్ తో గ్రేటర్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పలువురు సీనియర్ సిటిజన్స్ మహిళలు పాల్గొన్నారు.

# అన్నమయ్య గరిమెళ్ళ కీర్తనలు భక్తితత్వం కలిగిస్తాయి



**కాకినాడ మార్చి 15:-** ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో భజన-సంకీర్తన భక్తితత్వం కలిగిస్తాయని దక్షిణా పథంలో వీటికి ఆద్యుడుగా నిలిచిన అన్నమయ్య 14వ శతాబ్దంలో తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి వారికి 32వేల సంకీర్తనలు సృష్టించడం వలన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ వంటి అమర గాయకుల స్వరాలు శ్రీవారి భక్తులను తరింప జేస్తున్నాయని కాకినాడ స్వయంభూ భోగి గణపతి పీఠం పేర్కొంది. శ్రీవారి 76వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా కాకినాడ సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని గణపతి పీఠంలో శనివారం ఉదయం ఏడుకొండల స్వామి వారికి ఏడు వారాల సప్తగిరుల దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. తాళ్ళపాక అన్నమాచార్యులు (అన్నమయ్య) గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (తితిదే ఆస్థాన గాయకుడు) పద సంకీర్తన చేస్తున్న శ్రీవారి చిత్రపటం పూజా కార్యక్రమాల్లో ప్రత్యేకం గా అలరించింది. పీఠం వ్యవస్థాపక ఉపాసకు లు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహం పొందేందుకు అన్నమయ్య సంకీర్తనలు ఆస్వాదించడం ద్వారా భక్తితత్వాన్ని అలవర్చు కోవచ్చున్నారు. మూర?త్వం లేని భక్తి తత్వం వుంటే మానవ జీవితంలో క్రమశిక్షణ అత్యుత్తమ జీవన స్థితిగతులు సాధించ గలుగుతామన్నారు. అన్నమయ్య ఆత్మగా గరిమెళ్ళ కు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ కీర్తిని అంకితం చేయాలన్నారు. శ్రీవారి ఉత్సవ సమితి సభ్యులు పండ్ల రసాలతో అభిషేకించిన తీర్థాన్ని ఏడువారాల దీపారాధకులకు పసుపు కుంకుమ తాంబూలాలతో పంపిణీ చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం: జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప టౌన్ మార్చి 15:-** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటూ దైనందిన విధులను మరింత సమర్ధవంతంగా నిర్వర్తించవచ్చని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఉన్న స్టేడియం పరిసరాలను జిల్లా ఎస్.పి పాల్గొని పారలు, గునపం చేతబట్టి స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి శ్రీ బి.రమణయ్య గారు, ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, శివరాముడు, శ్రీశైల రెడ్డి, వీరేష్, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లు మరియు ఆవరణలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర చేపట్టిన పోలీస్ అధికారులు సిబ్బంది




**కడప రూరల్ మార్చి 15:-**శనివారం జిల్లాలోని అన్ని సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో, పోలీసు శాఖలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలతో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. పోలీస్ స్టేషన్ లలో శుభ్రం చేయడంతో పాటు ఆవరణం మరియు చుట్టూ ఉన్న చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్లలో చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని ఎస్డిపిఓ, సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు.

# వికసిత్ భారత్‌లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

**● స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి ● శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**





**పులివెందుల మార్చి 15:-** పులివెందుల పట్టణంలోని పూలంగళ్ళ సెంటర్ లో చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మరియు పులివెందుల మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ'స్వచ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి అని అన్నారు శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలి. కేవలం పారిశుద్ధ్య కార్మికులకో, క్లాప్ మిత్రలకో మాత్రమే బాధ్యత ఉంది అనుకోవద్దు అని పేర్కొన్నారుపరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత' అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పులివెందుల పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో ఆయన పంచాయతీల పరిధిలో చేస్తున్న స్వచ్ఛత కార్యక్రమాలు, డంపింగ్ యార్డులు, చెత్తను వేరు చేసే క్రమం వంటి విషయాలను స్వయంగా పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పారిశుద్ధ్య సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేసి, స్వచ్ఛతలో తాను కూడా భాగమనే సందేశాన్ని నింపారు. '2047 వికసిత్ భారత్ లో స్వచ్ఛత అనేది ప్రధానం. కరోనా సమయంలో పారిశుద్ధ్య నిర్వహణకు, స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చాం అని అన్నారు ఈ విషయంలో క్రమశిక్షణ అందరిలో మళ్లీ రావాలి అని పిలుపునివ్వడం జరిగిందిఇటీవల జరిగిన కేబినెట్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివన్ కార్యక్రమం ప్రతి నెలా మూడో శనివారం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుంది.ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలి. ప్రజల్ని సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే విధంగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వి వరప్రసాద్ మాట్లాడుతూస్వచ్ఛత, పరిశుభ్రత అనేది మనందరి జీవితంలో ఓ భాగం అనే దాన్ని గుర్తుంచుకోవాలి అని అన్నారు భవిష్యత్తులో చెత్త కనిపించని భారతదేశం సాకారం కావాలి అని పిలుపునివ్వడం జరిగింది చెత్త నుంచి సంపద సృష్టిచెత్తను వేరు చేయడం ద్వారా, దాన్ని మళ్లీ పునర్వియోగం కోసం ఉపయోగించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చు. అలాగేచెత్తే కదా.. దానిని ఏం చేస్తాం అనే భావన కాకుండా, పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలి చెత్త నుంచి సంపదను సృష్టించాలి అలాగే చెత్త ద్వారా విద్యుత్ ప్లాంటు నిర్వహణ, వర్మీ కంపోస్టును తయారు చేసేందుకు సైతం స్థానిక పరిస్థితులను ఆధారంగా చేసుకొని స్థానిక సంస్థలు ప్రణాళిక రూపొందించుకోవాలి అని అన్నారు ఇంట్లోనే చెత్తను వేరు చేయడం, నిర్మూలించే కార్యక్రమం జరిగినపుడే చెత్త ఉత్పత్తి తగ్గుతుంది.ప్రజల్ని నిత్యం జాగురూకుల్ని చేయడం, చైతన్యం తీసుకురావడం దీనిలో ప్రధానమైన భాగం.ఇందుకోసం అధికారులు పూర్తి స్థాయి కార్యక్రమాన్ని రూపొందించాలి అని అన్నారు పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవి. వారిని గౌరవించుకోవడం ప్రజలందరి బాధ్యతగా గుర్తించాలి" ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీసుల్లా పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు పులివెందుల అర్బన్ సీఐ నరసింహులు ఎస్సై విష్ణు నారాయణ తెలుగుదేశం నాయకులు మైసూరా రెడ్డి వెంకటేశ్వర రెడ్డి (బాబు రెడ్డి) బిజెపి నాయకులు భాను ప్రకాష్ జ్ఞానేశ్వర్ నాయుడు మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**● జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



**తిరుపతి మార్చి 15:-** స్వర్ణాంధ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి అని జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు.శనివారం ఉదయం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నందు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ కమిషనర్ జిల్లా ఇన్చార్జి స్పెషల్ అధికారి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య.జిల్లా ఇన్చార్జి ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ%శీ%లో భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. శుభ్రతపై ప్రతి ఒక్కరు లోను మార్పు అనేది రావాలని అన్నారు. సమాజంలో ఏ మార్పు తీసుకొని రావాలన్నా పారిశుద్ధం, స్వచ్ఛంద, అవినీతి నిర్మూలనకు అయిన అధికారులు, ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలి అని తెలిపారు. ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరికీ, తమ తల్లిదండ్రులకి స్వచ్ఛత పైన అవగాహన కల్పించాలి అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ శాఖలు, పాఠశాలలు, రైల్వేస్టే షన్, బస్టాండ్ మరియు ఇతర ప్రదేశాల్లో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు. శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఇంటి పరిసరాలు, ప్రభుత్వ స్థలాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాటించాలనే పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రెడ్యూస్, రియుస్, రీసైకిల్ కాన్సెప్ట్ ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని ముందుకు తీసుకెళ్లాలని పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ నీ ప్రతి ఇంటి, పరిసరాలలో వాడకుండా చూడాలని,డ%శీ%ప్పు చేయకుండ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని కొనకుండా ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ మనం తీర్చిదిద్దాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని విద్యార్థులు సంబంధిత అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీగా ఎన్టీఆర్ స్టేడియం వరకు వెళ్లారుఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి జనార్దన్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమా, రిజిస్టర్ రజిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఖ

## ఫుట్‌పాత్ కూల్చివేతను నిలిపివేయాలి: సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా డిమాండ్

**ఆదోని మార్చి 16:-** రంజాన్ మరియు ఉగాది పండుగల వరకు ఆదోనిలో ఫుట్‌పాత్ కూల్చివేత పనులు ఆపి వ్యాపారులకు న్యాయం చేయాలని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు కోరారు. శనివారం ఆధుని సబ్ కలెక్టర్ ను కలసి ఫుట్‌పాత్ కూల్చివేత పనులు కొనసాగుతున్న విషయం దృష్టికి తీసుకెళ్లారు. చిన్న వ్యాపారులకు జీవనోపాధి కోసం ఫుట్‌పాత్‌పై ఆధారపడిన వారికి కూల్చివేత ఇబ్బందులను కలిగిస్తోంది అన్నారు. మరియు దీనివల్ల షాహి జామియా మసీద్, మరియు లక్ష్మమ్మ అవ్వ గుడికి వచ్చే భక్తులకు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.రాబోయే రంజాన్ మరియు ఉగాది పండుగల దృష్ట్యా, పండుగలు ముగిసే వరకు కూల్చివేత పనులను నిలిపివేయాలని సబ్ కలెక్టర్కు విధి పత్రం సమర్పించారు. మీరు ఈ విషయాన్ని అత్యవసరంగా పరిశీలించి, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సహకరించాలని కోరారు. కూల్చివేత పనులను నిలిపివేయాలని మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారికి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే మున్సిపల్ కమిషనర్ గారికి ఫోన్లో మాట్లాడి వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరించాలి: టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మార్చి 15:-** జమ్మలమడుగు నియోజక వర్గంలోని 6 మండలాల్లో ఏ పంచాయతీలో అయినా, మున్సిపాలిటీలో అయినా ప్రజల నుంచి ఏ విషయంపై నుంచి అయినా ఫిర్యాదులు వస్తే వాటిని సంబంధిత అధికారులు వెను వెంటనే పరిష్కరించాలని నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలోని ప్రజలతో ప్రజావాణికార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లోని ఆయా సమస్యలపై భూపేష్ రెడ్డికి ప్రజలు వినతులు అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పు కోవద్దని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## స్వచ్ఛత - పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత: మున్సిపల్ కమిషనర్ రాముడు



**పులివెందుల టౌన్ మార్చి 15:-** పట్టణం లోని బాకరాపురం ప్రాంత సమీపం లో లయోలా డిగ్రీ కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి పులివెందుల పట్టణ మున్సిపల్ కమిషనర్ రాముడు కళాశాల యాజమాన్యం ఆంటోనీ స్వామి , ప్రిన్సిపల్ జోజి రెడ్డి , వన చిన్నప్పా స్వచ్ఛత - పరిశుభ్రత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మన పరిసర ప్రాంతాలలో పారిశుధ్య సిబ్బందిది మాత్రమే చెత్త నిర్వహణ బాధ్యత కాదని, ప్రజల్లో నుంచి కూడా చైతన్యం రావాలని, ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దీవస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, స్వచ్ఛతను కాపాడటం అనేది మన అందరి బాధ్యత అని, ఇంటి లోపల మాత్రమే కాదని, ఇరుగు పొరుగు పరిసరాలను కూడా శుభ్రం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అంతేకాకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కరపత్రాలను పంచి ప్రజలకు మరింత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ సెల్ కో ఆర్డినేటర్ కళ్యాణి రెడ్డి, గణిత శాస్త్ర గంగా దేవి,వెలవలి సుధీర్, డాక్టర్ ఉదయ్, రమణా రెడ్డి మరియు అధ్యాపక బృందం , విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## రోగుల సౌకర్యార్థం కోసం బస్ షెల్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి




**పులివెందుల అర్బన్ మార్చి 15:-** పులివెందుల పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కడప రోడ్డులోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోనికి మార్చడం వల్ల ప్రతిరోజు నిత్యం వందల మంది రోగులు, రోగులతో పాటు వచ్చే సహాయకులకు మెడికల్ కాలేజ్ నందు బస్ షెల్టర్లు లేక చాలా ఇబ్బందులు పడటం జరుగుతోంది.ఇటీవల మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని సందర్శించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి అక్కడి రోగులు మరియు సిబ్బంది బస్సు షెల్టర్లు లేవని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.శాసనమండలి సభ్యులు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్లను నిర్మించాలని శాసనమండలి సభ్యులు కోరడం జరిగింది.జిల్లా కలెక్టర్ రోడ్డుకు రెండు వైపులా బస్సు షెల్టర్ ల నిర్మాణం కొరకు 19 లక్షల రూపాయలు కేటాయించడం తో బస్సు షెల్టర్ల నిర్మాణం జరిగింది. శనివారం రోగుల సౌకర్యార్థం కోసం నిర్మించిన బస్సుషెల్టర్ల ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, రోడ్డుకు రెండు వైపులా బస్ షెల్టర్లు నిర్మించామని, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. బస్ షెల్టర్ల నిర్మాణం చేపట్టిన జెయంజె కన్స్ట్రక్షన్స్ కాంట్రాక్టర్లు,తెలుగుదేశం కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

## జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపండి

- రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే



**కర్నూలు మార్చి 15:-** జిల్లాలో ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రహదారులు, భవనాలు మరియు రవాణా శాఖలో చేపడుతున్న రోడ్ల నిర్మాణాలు, ఇతర అంశాలపై అధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో ఏవైనా ముఖ్యమైన రోడ్ల నిర్మాణాలు చేయాల్సి ఉంటే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తే మంజూరుకు చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో క్రిటికల్ గా ఉన్న రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని, త్వరలో నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందని ప్రిన్సిపల్ సెక్రటరీ పేర్కొన్నారు. జిల్లాలో మిషన్ పాట్ హోల్ కింద రూ.19.52 కోట్ల తో 822 కిలోమీటర్లలో జరుగుతున్న పనులకు సంబంధించి, ఇప్పటివరకు 798 కిలోమీటర్ల మేరకు పనులు పూర్తి చేసి 97 శాతం పనులు పూర్తి చేశారని, పెండింగ్ లో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు.సి కేటగిరి లో నాబార్డ్ , ఎస్హెచ్ ప్లాన్, ఎండీఆర్ ప్లాన్, అదనపు ఎండీఆర్ ప్లాన్ కింద 28 పనులకు గాను 250 కిలోమీటర్లకు 101.51 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని ఆర్ అండ్ బి ఎస్ఈ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వచ్చారు.ఎన్ హెచ్ 340 సి కి సంబంధించి 2.34 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణపు పనులను జాయింట్ కలెక్టర్, కర్నూలు మునిసిపల్ కమిషనర్ల తో సమన్వయం చేసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సంబంధిత అధికారిని ఆదేశించారు. రవాణా శాఖ కి సంబంధించి డ్రైవర్ ల అవసరం పెద్ద ఎత్తున ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 10 వేల మంది డ్రైవర్లను శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైవర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందన్నారు. ఆటోమేటెడ్ టెస్టింగ్ ట్రాక్స్ ను కూడా ప్రమోట్ చేస్తున్నామన్నారు.వాహనాల రిజిస్ట్రేషన్ లలో పెండింగ్ లేకుండా చూసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్, రిజిస్ట్రేషన్ అంశాలపై నివేదిక ఇవ్వాలని ప్రిన్సిపల్ సెక్రటరీ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫ్ కమీషనర్ ను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హైవే ఎస్ డి సి సునీత తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: సిఐ రామకృష్ణ




**కడప టౌన్ మార్చి 15:-** బంగారు భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని యువత మత్తు పదార్థాలు, దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని కడప వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రామకృష్ణ సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరం లోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రవీంద్రనాథ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం




**పులివెందుల మార్చి 15:-** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ- పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే అంశం మీద కార్యక్రమం 15 మార్చి శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్. నివేదిత మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనం వెనుక భాగం లో ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి చెత్త కుండీలు లో వేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ అరుణ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ మరియు డాక్టర్. నివేదిత, పి.డి డాక్టర్. రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## పాఠశాలల విలీన ప్రక్రియ వివాద రహితంగా చేపడుతాం

- శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మార్చి 15:-** పులివెందుల నియోజకవర్గంలోని పాఠశాలల విలీన ప్రక్రియను వివాద రహితంగా చేపట్టి, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ,తల్లితండ్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతాం అని అవసరమైతే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సానుకూల పరిష్కారానికి కృషి చేస్తామని నియోజకవర్గంలో ఏ పాఠశాలను కూడా మూసి వేయకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారుల సమావేశంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలియజేశారు.పులివెందుల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏడు మండలాల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి.ఈ సమావేశంలో గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జి ఓ 117 రద్దయినా, పాఠశాలల విలీనంపై స్థానిక అభ్యంతరాలు ఉన్నాయని అధికారులతో ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి సంసుద్దీన్ మరియు మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడదాం

- ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి: ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే




**కర్నూలు మార్చి 15:-** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడుతూ, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని జిల్లా ఇన్చార్జి ఆఫీసర్, రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం కొండారెడ్డి బురుజు ఎదురుగా ఉన్న ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రహదారులు, భవనాలు, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య , ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ 30 ఏళ్ల క్రిందట మన ఇంటికి పెద్దవారు వచ్చినప్పుడు గొడుగు, చేతి సంచి, ఇత్తడి మరచెంబు తో వచ్చేవారని, ప్రస్తుత కాలంలో అవన్నీ వెళ్లిపోయి, వాటి స్థానంలో ప్లాస్టిక్ ఆక్రమించి, ప్లాస్టిక్ సంచులు , ప్లాస్టిక్ నీటి బాటిళ్లు వచ్చాయన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరిస్తూ, ప్లాస్టిక్ కొన్ని వందల సంవత్సరాల తరువాత కూడా నిర్వీర్యం కాకుండా అలాగే ఉండిపోతుందన్నారు.అందువల్ల ప్లాస్టిక్ అవశేషాలు మనం తినే అన్ని రకాల ఆహార పదార్థాల లో చేరి, చాలా రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు. కాబట్టి ప్లాస్టిక్ ను మన దైనందిక జీవితం నుండి నిషేధించుకోవాలని ఆయన కోరారు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కో అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి- పునర్వినియోగాన్ని ప్రోత్సహించండి అన్న అంశంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ,వార్డులలో నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, జీవరాశులకు, ఆరోగ్యానికి చాలా నష్టం కలుగుతుందన్నారు అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సమావేశంలో పాల్గొన్న ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించి, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ప్లాస్టిక్ ఫ్రీ భోజన ప్లేట్లు,నేలను శుభ్రం చేసే ప్లాస్టిక్ ఫ్రీ మాప్ లు తదితర వస్తువుల ప్రదర్శనను తిలకించారు కార్యక్రమం లో పాల్గొని రోడ్లను శుభ్రపరిచారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ. మహేశ్వర రెడ్డి , ఈఈ సురేష్ , డి. టి.సి శాంతి కుమారి ,ఆర్.టి.ఓ బర్హత్ చౌహాన్, హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర రెడ్డి, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ ,పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎంఎల్ఏ పుట్టా సుధాకర్ యాదవ్




**మైదుకూరు మార్చి 15:-** దువ్వూరు మండలం కృష్ణంపల్లె గ్రామం నందు జమాల్ వల్లీ ఉరుసు మహోత్సవాలలో భాగంగా స్థానిక దర్గాను సందర్శించి ప్రార్థనలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, అనంతరం ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించటం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను ఘనంగా సత్కరించిన గ్రామ ప్రజలు, ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహాల అదనపు రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా

**జమ్మలమడుగు మార్చి 15:-** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎంఏవై ఎన్టీఆర్ గృహ హక్కు పథకంకు సంబంధించి బిసి, ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు అధనంగా రుణం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని జమ్మలమడుగు ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు. కావున జమ్మలమడుగు మండలంలోని బిసి-226 మంది గృహ లబ్ధిదారులు, ఎస్సి - 62 మంది గృహ లబ్ధిదారులు, ఎస్టి-6 మంది గృహ లబ్ధిదారులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం బీసీ మరియు ఎస్సీ లబ్ధిదారులకు అదనంగా రూ.50,000 మంజూరు చేయబడును. గతంలో రూ.180000 తో రూ.50000 కలుపుకొని మొత్తం రూ. 230000/- గృహ నిర్మాణం కొరకు రుణం మంజూరు చేయబడునని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు అదనంగా రూ. 75000 కలుపుకొని మొత్తము రూ.250000 గృహ నిర్మాణం కొరకు రుణం మంజూరు చేయబడునని,ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్విని యోగం చేసుకోవాలని ఎంపీడీవో సైయద్ ఉన్నీసా తెలిపారు.

## నేమకల్లు అంజన్నకు ప్రత్యేక అభిషేకం



**బొమ్మనహళ్ మార్చి 15:-** మండల పరిధిలోని,ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్ను పట్టువస్త్రాలతో, పుష్పలతో శో బ ా య ం వ ా న ం గా అలకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు అనీల్కుమార్స్వామి, సంతోషుమార్స్వామి ఆధ్వర్యంలో పురోహితులు వేకువజాము నుంచే స్వామివారికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, విశేష వెండి తమలపాకు అలంకరణ,అర్చనలు, అభిషేకాలు చేశారు,భక్తులతో ఆలయం పొట్టేత్తింది.వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించు కొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రజలతో ర్యాలీ,ప్రతిజ్ఞ




**బొమ్మనహాల్ మార్చి 15:-** మండల కేంద్రంతో పాటు,దర్గా హొన్నూరు,ఉద్దేహాల్ తదితర గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కింద కార్యాలయాలు పాఠశాలలు గ్రామంలోని పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవడం చెత్తాచెదారం తొలగించడం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో శనివారం ఎంపీడీవో విజయ భాస్కర్, ఈఓపిఆర్డి దాస్ పంచాయతీ కార్యదర్శులు పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ లో ప్రతిజ్ఞ చేశారు.ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని బస్టాండు కూడలిలోని దుకాణదారు యజమానులకు తెలియజేశారు. ఎక్కడపడితే అక్కడ చెత్తపెట్టుకొని చెత్త బుట్టలు పెట్టుకొని అందులో వేసుకోవాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.చెత్తను రోడ్డుపై వేసి చర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హొటల్ నిర్వాహకులకు ఈవోపీఆర్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న,ఆశ కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు,ద

## రైతులకు అల్పాహారం విందు ఏర్పాటు

**యాడికి మార్చి 15:-** యాడికి మండలంశ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వృషభ రాజము లచే రాతిదూలం లాగుడు పోటీలకు విచ్చేసిన రైతులకు యాడికి మండల ప్రజలకు 1000 మందికి పైగా అల్పాహార పంపిణీ గంగవరం రత్నం శెట్టి కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం లాగానే ఏర్పాటు చేశారు ఆ చెన్నకేశవ స్వామి దయతో ప్రతి సంవత్సరము ఇలాగే ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీధర్, పవన్, రాజా, రవితేజ, రాజు తదితరులు పాల్గొన్నారు



# ‘బైరెడ్డి అంటే సిద్ధార్థ్ రెడ్డి కాదు నేను’ శబరి హాట్ కామెంట్స్!



**కర్నూలు :**వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తాజాగా విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వంలో కేసులు, అరెస్టుల గురించి సిద్ధార్థ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న ఇబ్బందులను వెల్లడించారు. ఈ సందర్భంగా బైరెడ్డి అంటే సిద్ధార్థ్ రెడ్డి కాదు నేనే అంటూ శబరి హాట్ కామెంట్స్ చేశారు.అవును... బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ... తాము ఏమి అభివృద్ధి చేశామో చర్చించడానికి తాను సిద్ధమని.. మరి, సిద్ధార్థ రెడ్డి కూడా సిద్ధమేనా అని శబరి సవాల్ విసిరారు. చాలా రోజులుగా సోషల్ మీడియాలో వ్యూస్ రావడం లేదని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.వాస్తవానికి ఇప్పుడు కేసులు, అరెస్టుల గురించి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతున్నారని.. కానీ.. అక్క అని చూడకుండా తనపై కేసులు పెట్టించారని.. మా కార్యకర్తలపై దాడులు చేయించారని.. ఏనాడూ బయటకు రాని మా అమ్మపైనా వ్యక్తిగత విమర్శలు చేశారని.. తల్లి, చెల్లి విషయంలో జగన్ ఏమి చేశారో.. ఇక్కడా అదే చేశారని ఎంపీ శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు.సిద్ధార్థ రెడ్డికి కార్యకర్తల గురించి మాట్లాడే హక్కు లేదని.. తొమ్మిది నెలలుగా అతడు ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా... జగన్ మళ్లీ రావాలని అంటున్న సిద్ధార్థ రెడ్డి... కల్తీ మద్యం, గంజాయి మళ్లీ రావడం కోసం జగన్ రావాలనుకుంటున్నారా అని నిలదీశారు. ఈ సందర్భంగా... సిద్ధార్థ రెడ్డిపై సెటైర్లు వేశారు శబరి.
ఇందులో భాగంగా... సిద్ధార్థ రెడ్డి స్క్రిప్ట్ బాగా చదువుతారని.. సినిమాల్లో ట్రై చేసుకుంటే చాలా బెటరని ఉచిత సలహా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలోని "ఆడుదాం ఆంధ్ర"లో అవినీతి బయటకు వస్తుందని.. శిక్ష తప్పదని శబరి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో స్కూలు పిల్లలకు సైతం డ్రగ్స్ అందుబాటులోకి తెచ్చారని ఆమె ఫైరయ్యారు.ఈ సందర్భంగా కర్నూలులో హత్యకు గురైన సంజన్న కుటుంబాన్ని ఎంపీ శబరి పరామర్శించారు. ఈ సందర్భంగా... భావోద్వేగంతో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.

# బీఆర్ఎస్ కన్నా ఎక్కువ చేస్తున్నాం భట్టి



**హైదరాబాద్ :**పదేళ్ల బీఆర్ఎస్ పాలన కన్నా కూడా తాము ఎక్కువగానే ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తు న్నామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. అన్ని నియోజ కవర్గా లకు అభివృద్ధిని సమపాళ్లలో పంచు తున్నా మని చెప్పారు. సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లో కూడా.. బీఆర్ఎస్ కంటే ఎక్కువగానే అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ఈ విషయంలో చర్చించేందుకు తాము సిద్ధంగానే ఉన్నామన్నారు. అసెంబ్లీ బడ్జట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై భట్టి ప్రసంగించారు.అధికారంలోకి వచ్చిన మూడు మాసాల్లోనే రుణ మాఫీ చేశామని చెప్పారు. అక్కడక్కడ చిన్న లోపాలు ఉన్నా.. వాటిని కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అందరూ సంతోషం గానే ఉన్నారని.. ఒక్క బీఆర్ఎస్ అధినేత, ఆయన కుటుంబం మాత్రమే సంతోషంగాలేరని.. ప్రజాతీర్పు ను కూడా వారు జీర్ణించుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నది ఇప్పు డేనని ప్రజలు సైతం చెబుతున్నారని తెలిపారు.సభలో అనవసరంగా రాద్ధాంతం సృష్టిస్తున్నారని భట్టి విమర్శించారు. ప్రతి విషయాన్నీ రాజకీయం చేస్తు న్నారని వ్యాఖ్యానించారు. రైతుల కష్టాలు తొలగించే ప్రయత్నం చేస్తున్నామని.. కానీ, వారు రైతులకు కష్టాలు సృష్టించేలా వ్యాఖ్యా నిస్తున్నా రని చెప్పారు. ఇలాంటి ప్రతిపక్ష నాయకులను చూసి సిగ్గుపడుతు న్నామన్నారు. ప్రజల సమస్యల కంటే కూడా.. ఎదుటి వారిని కించపరిచేలా వ్యాఖ్యానించడం.. వారి స్వలాభాల కోసం సభను వినియోగించుకునేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారని బీఆర్ ఎస్ వ్యాఖ్యానించారు.

# మద్యం ధరలు పెంపు ఏ బ్రాండ్ ఎంత

**కర్ణాటక :**మద్యం ధరలు భారీగా పెంచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మద్యం ధరలను దాదాపు 10 నుంచి 15 శాతం పెంచనున్నట్టు సమాచారం. చీప్ లిక్కర్ మొదలుకొని మీడియం, ప్రీమియం, విదేశీ దిగుమతి మద్యం వరకు అన్ని రకాల బ్రాండ్ల మీద ధరలు పెంచటానికి ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. బడ్జెట్ సమావేశాలు ముగిసిన తరువాత ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసే అవకాశం కనిపిస్తోంది.ధరల పెంపుఏపీలో రూ 99కే మద్యం అందుబాటులోకి వచ్చింది. తెలంగాణలోనూ ఇదే తరహాలో మద్యం కోసం పరిశీలన జరుగుతోంది. కర్ణాటక, మహారాష్ట్రలో సైతం రూ 99 కే లిక్కర్ అమ్మకాలు జరుగుతు న్నాయి. ఇప్పుడు తెలంగాణలోనూ ఇదే తరహా మద్యం అమ్మకాల పైన ప్రతిపాదనలు అందినట్లు సమాచారం. అలా చేయడం ద్వారా రాష్ట్రంలో గుడుంబా ఉత్పత్తి, విక్రయాలు, ఎన్డీపీఎల్ కేసులు కూడా తగ్గుతాయని ఎక్సైజ్ అధికారులు చెప్తున్నారు. తాజాగా మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వా నికి ప్రతిపాదనలు అందాయి. అన్ని రకాల బ్రాండ్ల ధరలు పెంచేలా అంచనాలు సిద్ధం చేసారు. ఈ పెంపు పైన ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.అధికారుల ప్రతిపాదనలుమద్యం ధరల పైన కసరత్తు చేసిన ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ 15 నుంచి 20 శాతం వరకు ధరలు పెంచవచ్చని నివేదిక రూపొందించినట్టు సమాచారం. ఇక, ఏపీలో అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ...బ్రాండెడ్ మద్యం ధరలతో సరిహద్దు ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు తగ్గినట్లు అధికారులు నివేదించారు. సరిహద్దులో ఉన్న ఒక్కో మద్యం దుకాణంలో ఏపీ ప్రజల కారణంగా నిత్యం రూ. 1.50లక్ష నుంచి రూ.2లక్షల వరకు విక్రయాలు జరిగేవి. దుకాణాలకు ఇచ్చిన లక్ష్యం లోపు వైన్స్ దుకాణాలు విక్రయాలు చేస్తే ప్రభుత్వానికి ఆయా విక్రయాల్లో 50శాతం, లక్ష్యానికి మించి విక్రయా లు చేస్తే 70శాతం ఆదాయం వచ్చింది. ఇప్పుడు ఏపీలో మారిన నిర్ణయాలతో ఆదాయానికి గండి పడింది. దీంతో, సరిహద్దు మద్యం దుకాణాల్లో విక్రయాలు పడిపోయాయి.పెరుగుదల ఎంతదీని ద్వారా రాష్ట్ర మద్యం ఆదాయం దాదాపు రూ 1000 కోట్ల మేర తగ్గినట్లు చెబుతున్నారు. ఇక, తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఉంటే, ఏపీలో క్వార్టర్ రూ.230, ఫుల్ బాటిల్ రూ.920గా ఉంది. క్వార్టర్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.80 అదనపు ధర ఉంది. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. క్వార్టర్‌పై రూ.20, బీరుపై రూ.10 ధర పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏ బ్రాండ్ మద్యం ధర ఏ మేర పెంచాలనే అంశం పైన వివరాలు సమర్పించారు. ఈ ధరల విషయంలో ప్రభుత్వం ఏ మేర పెంచేందుకు అనుమతి ఇస్తుందనేది స్పష్టత రావాల్సి ఉంది.



# కర్నూలులో ఫ్యాక్షన్ పాలిటిక్స్.. టీడీపీ నేత హత్య

**కర్నూలు :**కర్నూలు జిల్లాలో మళ్లీ ఫ్యాక్షన్ పురుడు పోసుకుంది. రాజకీయ హత్యలకు ఒకప్పుడు కేంద్రంగా మారిన కర్నూలు జిల్లాలో తాజాగా మరో హత్య జరిగింది. శనివారం ఉదయం.. ఇంటి నుంచి బయటకు వచ్చిన టీడీపీ నాయకుడిని కొందరు గుర్తు తెలియని దుండగులు.. నడిరోడ్డుపై వేట కొడవళ్లతో దారుణంగా హత్య చేశారు. ఈ దృశ్యాన్ని చూస్తున్న వారు.. కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.ఏం జరిగింది?కర్నూలు జిల్లా శరీన్‌నగర్‌లో టీడీపీ నేత సంజన్నను కొందరు వ్యక్తులు.. వేట కొడవళ్లతో నరికి చంపారు. శనివారం ఉదయం టిఫిన్ చేసేందుకు తన ఇద్దరు అనుచరులతో సంజన్న బయటకు వచ్చారు. సమీపంలోని ఓ హోటల్‌కు చేరుకునేందుకు రోడ్డు దాటుతున్న సమయంలో నాలుగు బైకులపై వచ్చిన 8 మంది వ్యక్తులు ఆయనను అడ్డుకున్నారు. తొలుత బైక్‌తో ఢీ కొట్టారు. దీంతో రోడ్డుపై పడిపోయిన ఆయనను విచక్షణా రహితంగా వేట కొడవళ్లతో పొడిచి చంపారు.ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు సంజన్న వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. గతంలో కార్పొరేటర్‌గా పనిచేసిన ఆయన రాజకీయ విభేదాలకు దూరంగా ఉంటారన్న పేరుంది. అయితే.. వైసీపీ నుంచి బయటకు వచ్చాక.. ఆ పార్టీ నేతల నుంచి పలు మార్లు తన భర్తకు బెదిరింపులు వచ్చాయని సంజన్న భార్య ఆరోపిస్తున్నారు. సంజన్న మృతదేహాన్ని కర్నూలు జీజీహెచ్‌కు తరలించిన పోలీసులు.. అన్ని కోణాల్లోనూ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.
మాకు సంబంధం లేదు!సంజన్న హత్య జరిగిన వెంటనే స్థానిక వైసీపీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తమకు., తమ పార్టీ నాయకులకు సంజన్నహత్యతో సంబంధం లేదని స్పష్టం చేసింది. ఆయన పార్టీ నుంచి వెళ్లిపోయి ఏడాది పైనే అయిపోయిందని.. తమకు, ఆయనతో ఎలాంటి విభేదాలు లేవని పేర్కొంది. కొందరు టీడీపీ నాయకులు సంజన్నపై కక్ష పెంచుకున్నారని.. వారే ఈ హత్యను చేయించి ఉంటారని ప్రకటనలో పేర్కొనడం గమనార్హం.



# మార్చిలోనే నిప్పుల కుంపటి.. కానీ వర్షాలు పడే ఛాన్స్!



**హైదరాబాద్ :**మార్చి నెలలోనే ఎండలు మండుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఎండలు మండిపోతున్న పరిస్థితి కనిపిస్తుంది. మార్చి రెండో వారంలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న తీరు ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది. నిన్న గ్రేటర్ హైదరాబాద్ లోని కూకట్పల్లిలో అత్యధికంగా 40.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కావడం ప్రధానంగా కనిపిస్తుంది. అదే విధంగా హయత్ నగర్, మంచిర్యాల జిల్లా కాసిపేట లో కూడా 40.7లీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.రాష్ట్రంలో 40 డిగ్రీలు దాటి నమోదవుతున్న ఉష్ణోగ్రతలుఆదిలాబాద్ జిల్లా బోథ్ లో 40.6డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి, తిర్యాణి, సంగారెడ్డి జిల్లా జిన్నారంలో 40.4లీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇటు ఆదిలాబాద్ అర్బన్ లోను, సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ లోను 40.2లీ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రోజురోజుకి ఎండలు పెరుగుతున్న పరిస్థితి నేపథ్యంలో ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు.ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల వరకు భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. ఇక మార్చి నెల చివరినాటికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలు దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక పక్క పగటిపూట ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటే మరోవైపు రాత్రి చల్లని గాలులు వీస్తున్నాయి.రాష్ట్రంలో భిన్న వాతావరణంఈ వాతావరణం కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో వర్షాలు కురుస్తున్నాయని అటువైపు నుంచి వస్తున్న గాలులతో పగటి పూట ఎండ, సాయంత్రం వేళ వాతావరణం చల్లగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. ప్రస్తుతం గాలిలో తేమ శాతం తగ్గుతుందని, ఈ వాతావరణం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్తున్నారు.

# పడవ నడిపే కుటుంబానికి రూ.12.8 కోట్ల ఐటీ నోటీసు!



**అరైల్ :**ఎక్కడ పన్ను పీకాలో ‘నిర్మలమ్మ’కు తెలిసినట్టుగా ఇంకెవరికీ తెలియదని ఎంతో మంది నేతలు, సోషల్ మీడియాలో నెటిజన్లు ఆరోపణలు చేస్తూనే ఉంటారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక జీఎస్టీ, ఐటీ సహా అన్ని పన్నులను ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.. దేశంలోనూ, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వాటి విషయంలో ఈ పన్ను ఖచ్చితంగా చెల్లించేలా పకడ్బందీగా రూపొందించారు. అందుకే డొనాల్డ్ ట్రంప్ సైతం.. భారత్ లోనే పన్నులు అధికం అంటూ ఆరోపణలు గుప్పించారు. ఇటీవల యూపీసీఎం యోగి సైతం కుంభమేళాలో పడవ నడిపి రూ.30 కోట్లు సంపాదించిన ఓ పడవ నడిపే కుటుంబంపై గొప్పగా చెప్పుకున్నాడు. కానీ రాష్ట్ర బీజేపీ సీఎం ఇలా చెప్పాడో లేదో.. కేంద్రంలోని బీజేపీ ఆర్థిక మంత్రి అలా పన్ను నోటీసులు పంపి షాక్ ఇచ్చారు.ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో ఒక బోట్ల కుటుంబం అద్భుతమైన ఆదాయం పొందింది. కేవలం 45 రోజుల్లోనే వారు ఏకంగా రూ. 30 కోట్లు సంపాదించడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అసెంబ్లీలో వెల్లడించడంతో ఈ వార్త సంచలనం సృష్టించింది.అరైల్ గ్రామానికి చెందిన బోట్‌మ్యాన్ పింటూ మహ్రా కుటుంబం కుంభమేళా సందర్భంగా త్రివేణి సంగమం వద్ద దాదాపు 130 బోట్లను నడిపారు. నెలన్నర కాలంలో వారు సుమారు రూ. 30 కోట్ల ఆదాయాన్ని ఆర్జించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా తన ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే ఈ అనూహ్యమైన సంపాదన తర్వాత పింటూ మహ్రా కుటుంబానికి ఆదాయపన్ను శాఖ నుంచి ఊహించని షాక్ తగిలింది. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం వారికి రూ. 12.8 కోట్లు పన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేసింది. దీంతో ఆ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది.ఈ విషయంపై సెబీ రీసెర్చ్ అనలిస్ట్ ఏకే మంధన్ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా స్పందించారు. బోట్‌మ్యాన్ పింటూ డబ్బు సంపాదించినప్పటికీ ఇప్పుడు ఆయన ఆనందం కోల్పోయారని అన్నారు. కుంభమేళాలో అధిక రద్దీ ఉండటం వల్ల ఒక్కో ట్రిప్‌కు రూ. 1000 వచ్చిందని, ఇది వారికి బాగా లాభదాయకంగా మారిందని తెలిపారు.గతంలో ఒక్కో ట్రిప్‌కు కేవలం రూ. 500 మాత్రమే వచ్చేదని, అది కూడా రోజుకు ఒకటి లేదా రెండు ట్రిప్పులు మాత్రమే ఉండేవని మంధన్ గుర్తు చేశారు. కుంభమేళా కారణంగా పింటూ మంచి సంపాదన పొందినప్పటికీ, తర్వాత ఎదురైన పరిస్థితులు వారిని షాక్‌కు గురి చేశాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆదాయపు పన్ను శాఖ 1961లోని ఐటీ చట్టంలోని సెక్షన్లు 4, 68 కింద ఈ నోటీసు జారీ చేసిందని మంధన్ వెల్లడించారు. పన్ను శ్లాబ్‌ల గురించి అవగాహన లేని ఒక సామాన్యుడు ఇప్పుడు భారీ మొత్తంలో పన్ను కట్టాల్సి రావడం బాధాకరమని ఆయన అభిప్రా యపడ్డారు. ఒకప్పుడు నెలకు రూ. 15 వేలు సంపాదించడానికి కూడా కష్టపడిన పింటూ కుటుంబం ఇప్పుడు ఒకే ఏడాదిలో రూ. 12.8 కోట్ల పన్ను కట్టాల్సి రావడం నిజంగా కష్టమైన విషయమని ఆయన అన్నారు.దీంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పన్ను తీరుపై మరోసారి వార్తల్లో నిలిచింది. ఎవరినీ వదలకుండా పన్నులు వేయడం సరైనదా? కాదా? అన్న దానిపై పలువురు చేస్తున్నారు.

# మా జోలికొస్తే వదలం..అసదుద్దీన్ ఒవైసీకి రాజాసింగ్ మాస్ వార్నింగ్



**హైదరాబాద్:** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశా రు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అస దుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తామని హెచ్చరించారు. లేదా తాను బీజేపీలో జాయిన్ అవుతానని అసదుద్దీన్ ఒవైసీ తమ నేతల కాళ్లు పట్టుకుంటారని ఎద్దేవా చేశారు. రంజాన్ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ లేనిపోని కామెంట్స్ చేస్తున్నారని రాజాసింగ్ మండిపడ్డారు.యూపీ తరహాలో తెలంగాణలో కూడా జమ్మికి నమాజ్ చేస్తే బాగుంటుంది అన్న యోగి ఆదిత్యనాథ్ మాటలకు అసదుద్దీన్ ఓవైసీకి రాజాసింగ్ కౌంటర్ ఇచ్చారు. నిన్న హోలీ ప్రశాంతంగా జరగకూడదని అసద్దుద్దీన్ ఒవైసీ కుట్ర చేశారని ధ్వజమె త్తారు. హైదరాబాద్‌లో వయొలెన్స్ సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని అసదుద్దీన్ ఒవైసీ కుట్ర చేస్తున్నారని రాజాసింగ్ ఆరోపణలు చేశారు.

# అసదుద్దీన్ మెంటల్.. దేశం నుంచి తరుముతాం

## : రాజా సింగ్



**హైదరాబాద్ :**హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై బీజేపీ నాయకుడు, ఘోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలపై నోరు పారేసుకుంటున్నాడని, ఆయన నోరును ఫినాయిల్‌తో శుద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాము తెలంగాణలో అధికారంలోకి వస్తే.. ఒవైసీని ఈ దేశం నుంచి తరిమేస్తామని రాజా సింగ్ వ్యాఖ్యానించారు. ఎక్కడకోపోయి.. పార్టీ పెట్టుకోవాల్సి వస్తుం దన్నారు.లేకపోతే.. బీజేపీ పెద్దల కాళ్లకు మొక్కి.. కాషాయ కండువా కప్పుకొనే పరిస్థితిని తీసుకువస్తామని రాజా సింగ్ చెప్పారు. “తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే అసదుద్దీన్ ఒవైసీ దేశం వదిలిపోయేలా చేస్తాం. కాదంటే.. బీజేపీలో చేరి.. బీజేపీ సిద్ధాంతాల ప్రకారం నడుచుకుంటానని అసదుద్దీన్ మా పెద్దల కాళ్లు పట్టుకుంటారు. ఆ రోజు త్వరలోనే ఉంది” అని రాజా విమర్శించారు. ముస్లింలను బుజ్జగించేందుకు ఏవో పిల్ల రాజకీయాలు, పిచ్చి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.
ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌లో లొల్లి పెట్టి.. ఏవో విద్వేషాలు సృష్టించేందుకు అసదుద్దీన్ ప్రయత్నిస్తు న్నారని రాజా సింగ్ మండిపడ్డారు. అయితే.. ఈ ఆటలు సాగనివ్వబోమన్నారు. అసదుద్దీన్ మైండ్ ఖరాబు అయిందని.. ఆయన పాత మిత్రుడు(కేసీఆర్) ఓడిపోవడంతో మెంటలెక్కిందన్నారు. అందుకే కొత్త మిత్రుడి చెంతకు చేరిపోయారని వ్యాఖ్యానించారు. “అయ్యా కొత్త మిత్రుడు గారు(రేవంత్‌రెడ్డి) మీ నాయకుడికి.. మైండ్ పోయింది.. ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించండి” అని రాజా సింగ్ వ్యాఖ్యానించారు.


# సూసైడ్ బాంబులతో ఐసిస్ టాప్ లీడర్.. రాకెట్ తో హతమార్చిన అమెరికా

**అమెరికా:**శరీరం చుట్టూ ఆత్మాహుతి బాంబులు.. కారులో అత్యంత భద్రత నడుమ ప్రయాణం.. కానీ, అమెరికా టార్గెట్ పెడితే ఇవేవీ అడ్డుకోలేవు కదా..? ఇప్పుడు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ (ఐసిస్) టాప్ లీడర్ విషయంలో ఇదే జరిగింది. ఐసిస్ ను కూకటి వేళ్లతో పెకిలించేందుకు అమెరికా ఎన్నాళ్ల నుంచో ప్రయత్నాలు చేస్తోంది. కానీ, ఎంతకూ విజయవంతం కాలేకపోతోంది. ఇప్పుడు మాత్రం పైచేయి సాధించింది అనే చెప్పాలి. ఇంతకూ ఏం జరిగిందంటే..?ఐసిస్ పై అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ భద్రతా దళం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. కొన్నేళ్లుగా కీలక మిలిటరీ ఆపరేషన్లు చేపట్టింది. 2017లో ఇరాక్, 2019లో సిరియాలో ఈ సంస్థను చాలావరకు నిర్వీర్యం చేసింది. కానీ ఇంకా మారుమూల ప్రాంతాల్లో ఐసిస్ గ్రూప్ కార్యకలాపాలు నడుస్తున్నాయి. ఇవి ఎప్పటికైనా ముప్పేనని అమెరికా భావిస్తోంది. శత్రువును సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా



దాడి చేసింది.ఇరాక్ గడ్డపై..తాజాగా ఐసిస్ అంతర్జాతీయ వ్యవహారాల చీఫ్ అబ్దుల్లా మక్కీ ముస్లిహ్ అల్ రిఫాయ్ అలియాస్ అబు ఖదీజాను అమెరికా క్షిపణి దాడిలో హతమార్చింది. దీనికి ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సాయం తీసుకుంది. ఇదంతా ఈ నెల 13న జరిగింది. కానీ, రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చింది. అయితే, ఖదీజాను హతమార్చింది ఎక్కడో తెలుసా? ఇరాక్ లో కావడం గమనార్హం.ఖదీజా.. ఐసిస్ పెద్ద నాయకుడు కావడంతో అతడికి పటిష్ఠ భద్రత ఉంది. అంతేకాదు.. శరీరానికి సూసైడ్ బాంబులు అమర్చుకుని, ఆయుధాలతో ప్రయాణిస్తున్నాడు. పైగా కచ్చితంగా ఖదీజా అని నిర్ధారించుకోలేని పరిస్థితి. దీనికి డీఎన్ఏ సాయం పొందా. గతంలో ఖదీజాపై దాడి జరగ్గా త్రుటిలో తప్పించుకున్నాడు. దీంతో అప్పట్లో అతడి డీఎన్ఏ నమూనాను సేకరించారు. తాజాగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి ఖదీజాను హతమార్చినట్లు ధ్రువీకరించారు.ఖదీజా హతమైన విషయాన్ని ఇరాక్ ప్రధాని మొదట ప్రకటించారు. తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా నిజమేనని తేల్చారు. ఖదీజాది దుర్భర జీవితం అని.. దానిని తాము ముగించామని ప్రకటించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్'లో వెల్లడించారు.

# తండ్రి ఫోన్ రిపేర్ చేయించలేదని... దారుణానికి ఒడిగట్టిన కొడుకు!



**మధ్యప్రదేశ్ :**ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా స్మార్ట్ ఫోన్ కు ఏ స్థాయిలో ప్రజలు అడిక్ట్ అయిపోతున్నారనే సంగతి తెలిసిందే. చిన్న పిల్లలకు అన్నం తినిపిం చడం దగ్గర నుంచి స్మార్ట్ ఫోన్ వాడకం మొదల వుతోంది. ఇక యువత సంగతి అయితే చెప్పే పనేలేదు. నిద్ర లేవగానే ఫోన్ చూడటం నుంచి మొదలైన రోజు.. రాత్రి ఫోన్ చూస్తూ చూస్తూనే నిద్రలోకి జారుకోవడంతో ముగుస్తోంది!అన్నం తింటున్నా.. పేరెంట్స్ తో మాట్లాడుతున్నా.. సినిమా చూస్తున్నా.. ఆఖరికి బాత్ రూమ్ లో కాలకృత్యాలు తీర్చుకుంటున్నా కూడా ఒక చేతిలో ఫోన్ ఉండాల్సిన పరిస్థితి అని చెబుతుంటారు. ఆ స్థాయిలో మనిషికి స్మార్ట్ ఫోన్ కు అనుబంధం పెరిగిపోయింది. ఈ సమయంలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. తండ్రి ఫోన్ రిపేర్ చేయించి ఇవ్వలేదని.. కుమారుడు దారుణానికి ఒడిగట్టాడు.

అవును... ఈ ఏడాది సంక్రాంతికి ముందు మహారాష్ట్రలో ఘోరం జరిగిపోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి స్మార్ట్ ఫోన్ కొనివ్వలేదనే కారణంతో 10వ తరగతి చదువుతున్న యువకుడు ఆత్మహత్య చేసుకోగా.. కుమారుడు చనిపోయాడన్న మనోవేదనతో తండ్రి మరణించాడు. ఈ క్రమంలో తాజాగా మధ్యప్రదేశ్ లో ఫోన్ రిపేర్ చేయించలేదని దారుణానికి ఒడిగట్టిన కొడుకు విషయం తెరపైకి వచ్చింది.మధ్యప్రదేశ్ లోని భోపాల్ లోని ఏష్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విషాదం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... ఆ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ఓ యువకుడు తన ఫోన్ రిపేర్ చేయించలేదని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇప్పుడు ఫోన్ రిపేర్ చేయించలేనని.. కొత్త ఫోను కొనివ్వలేనని తండ్రి చెప్పడంతో కుమారుడు ఈ చర్యకు పాల్పడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బాగ్ ఫర్హాత్ పరిధిలోని ఓకాఫ్ కాలనీలో సయీద్ ఖాన్ (18) ఉంటున్నాడు. 12వ తరగతి పాసైనా.. ఆర్థిక పరిస్థితుల కార ణంగా డిగ్రీలో చేరని సయీద్ ఫోను నాలుగు రోజులుగా ఛార్జి ంగ్ కావడం లేదట. దీంతో.. ఫోన్ రిపేర్ చేయించేందుకు షా పుకు తీసుకెళ్లగా.. చాలా ఖర్చవుతుందని చెప్పాడట. ఇదే విష యాన్ని సయీద్.. తన తండ్రికి చెప్పాడు.అయితే... తన దగ్గర అంత డబ్బులు లేవని.. ఆ ఫోన్ రిపేరు చేయించలేనని.. కొత్త ఫోన్ కొనివ్వలేనని తండ్రి చెప్పారు. దీంతో.. కలత చెందిన సయీద్... ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# బాబు, పవన్ కు జోగయ్య మరో జాబు జవాబు వైట్ పేపర్!

**గుంటూరు :**ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో బహిరంగ లేఖల ప్రస్తావన వస్తే ముందుగా గుర్తుకు వచ్చే పేరు చేగొండి హరిరామజోగయ్య అని చెప్పినా అతిశయోక్తి కాదేమో. ఆ స్థాయిలో 2024 ఎన్నికలకు ముందు నుంచీ ఆయన వరుసగా లేఖలు రాస్తూనే ఉన్నారు. తొలుత టీడీపీతో జనసేన పొత్తు, ఆ సమయంలో పవన్ డిమాండ్ చేయాల్సిన సీట్ల సంఖ్య వరకూ ఆయన తన లేఖల్లో సూచించేవారు.

ఆయన సూచనలు ఏవీ జనసేన పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించకపోయినా.. జోగయ్య మాత్రం లేఖలు రాయడం ఆపడం లేదు! ఇక ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జోగయ్య ఓ లేఖ రాశారు. ఈ ఏడాది జనవరిలో సంక్రాంతి తర్వాత ఆ లేఖ విడుదల చేశారు. అందులో ప్రధానంగా కాపు రిజర్వేషన్స్ గురించి ప్రస్తావించారు.ఈ సందర్భంగా... గతంలో చంద్రబాబు కాపులకు కల్పించిన ఐదు శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. గతంలో తాను ఈ విషయంపై నిరాహార దీక్ష చేసినప్పుడు ఈ అంశంపై కలిసి పని చేద్దామని, దీక్ష విరమించాలని తనకు ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకోవాలని జోగయ్య లేఖలో



పేర్కొన్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేఖ రాశారు.అవును... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు హరిరామ జోగయ్య తాజాగా ఓ బహిరంగ లేఖ రాశారు. ఇందులో భాగంగా... కృష్ణ, గుంటూరు జిల్లాల్లో రాజ ధాని పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే రూ.50,000 కోట్లు ఖర్చు చేశారని రాసుకొచ్చారు.ఇదే సమయంలో... మరో రూ.50 వేల కోట్లు ఖర్చు చేయడానికి కూడా సిద్ధం అవుతున్నారని తెలిపారు. అయితే... ఆఫీసులు, అసెంబ్లీ, మండలి, హైకోర్టు వంటి వాటికోసం ఖర్చు చేయడం మంచిదే కానీ... మిగతా వాటి సంగతి ఏమిటనేది కూడా మరింత ముఖ్యమని చెబుతూ.. పలు ప్రశ్నలు సంధించారు మాజీ హోంమంత్రి హరిరామ జోగయ్య.ఇందులో భాగంగా... వారాహి సభలో ఉభయ గోదావరి జిల్లాలను దత్తత తీసుకుంటానని పవన్ చెప్పారని.. ఈ సందర్భంగా ఈ రెండు జిల్లాల్లోనూ అభివృద్ధికి ఏ విధమైన సౌకర్యాలు కల్పించారో చెప్పాల్సిన అవసరం ఉందని లేఖలో కోరారు జోగయ్య. ఇం దులో భాగంగా.. విద్య, వైద్యం, రోడ్లు, వ్యాపారం, వ్యవసా య ం, సాగు నీరు, తాగు నీరు వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.ఏళ్ల తరబడి సమగ్ర అభివృద్ధికి నోచుకోని గోదావరి జిల్లాలకు కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ఏ అభివృద్ధి పథకాలకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని హరిరా మజో గయ్య డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో.. ప్రతీ ఏటా ప్రతీ జిల్లాకు చేసిన ఖర్చులపై వైట్ పేపర్ రిలీజ్ చేస్తే ప్రజలు సంతోషిస్తారని ఆ లేఖద్వారా సీఎం, జోగయ్య కోరారు!

# 12,478 కోట్ల సామ్రాజ్యం 74కే అమ్ముకున్న బిజినెస్ మ్యాన్ కథ!



**కర్ణాటక :**ఎంత ఎత్తుకు ఎదిగామన్నది ముఖ్యం కాదు.. ఆ ఎత్తులో తమ సంపదను, గౌరవాన్ని కాపాడుకున్నామా కాదా? అన్నదే ముఖ్యం. కోట్లు అందరూ సంపాదిస్తారు. కానీ వాటిని వ్యాపార తెలివితేటలతో నిలుపుకున్న వారే సక్సెస్ ఫుల్ బిజినెస్ మ్యాన్స్ గా నిలబడుతారు. రిలయన్స్ సామ్రాజ్యాన్ని విభజించి సగం పంచుకున్న అన్నాదమ్ముల్లో అన్న ముఖేష్ అంబానీ ఇప్పుడు ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా వెలుగొందుతుండగా.. తమ్ముడు అనిల్ అంబానీ పీకల్లోతు అప్పుల్లో ఆస్తులు అమ్ముకొని సాధారణ జీవితం గడుపుతున్నారు. అనిల్ అంబానీలాగానే 12,478 కోట్ల సామ్రాజ్యం 74కే అమ్ముకున్న బిజినెస్ మ్యాన్ కథ ఇప్పుడు తెలుసుకుందాం..బవగుత్తు రఘురాం శెట్టి, లేదా బి.ఆర్.శెట్టి, ఒక సాధారణ వ్యక్తి నుండి వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి ఎదిగిన వ్యాపారవేత్త. కానీ, ఆయన ప్రస్థానం ఎంత వేగంగా సాగిందో, పతనం కూడా అంతే వేగంగా జరిగింది.- బాల్యం, ప్రారంభ జీవితం:బి.ఆర్.శెట్టి కర్ణాటకలోని ఉడిపిలో జన్మించారు. ఆయన వైద్య విద్యను అభ్యసించారు, కానీ వ్యాపార రంగంపై ఆసక్తితో 1973లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కి వెళ్లారు. అక్కడ ఒక సాధారణ ఉద్యోగంతో తన ప్రయాణాన్ని ప్రారంభించారు.- విజయ పథం:ఎన్.ఎం.సి. హెల్త్కేర్: 1975లో, బి.ఆర్.శెట్టి ఎన్.ఎం.సి. హెల్త్కేర్‌ను స్థాపించారు. ఇది యుఎఇలో అతిపెద్ద ప్రైవేట్ హెల్త్కేర్ ఆపరేటర్‌గా ఎదిగింది. ఆయన యుఎఇ ఎక్స్ఛేంజ్‌ను కూడా స్థాపించారు, ఇది ఆర్థిక సేవల సంస్థ. బి.ఆర్.శెట్టి తన వ్యాపారాలను ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, ఔషధ తయారీ, ఆతిథ్యం వంటి వివిధ రంగాలకు విస్తరించారు. అది బాగా క్లిక్ అయ్యింది. ఆయన సంపద వేల కోట్ల రూపాయలకు చేరింది, దీంతో ఆయన ప్రపంచంలోని ధనవంతుల్లో ఒకరిగా నిలిచారు.- అంతే వేగంగా పతనం. .2019లో, మడ్డి వాటర్స్ అనే పెట్టుబడి పరిశోధన సంస్థ బి.ఆర్.శెట్టి కంపెనీలపై తీవ్ర ఆరోపణలు చేసింది. కంపెనీల ఆర్థిక లావాదేవీలలో అవకతవకలు ఉన్నాయని, అప్పులను దాచిపెట్టడానికి నగదు ప్రవాహాన్ని కృత్రిమంగా పెంచారని ఆరోపించింది. ఈ ఆరోపణలు ఎన్.ఎం.సి. హెల్త్కేర్ షేర్ల విలువను భారీగా తగ్గించాయి బి.ఆర్.శెట్టి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, తన వ్యాపా రాలను అతి తక్కువ ధరకు అమ్మేయవలసి వచ్చింది.బి.ఆర్.శెట్టి విజయం, పతనం వ్యాపార ప్రపంచంలో అనిశ్చితిని తెలియజేస్తుంది.

# హ్యాపీ హోలీ అంటూ భూలక్ష్మీ ఆలయంలో అధికారిపై యాసిడ్ దాడి



**హైదరాబాద్ :**హైదరాబాద్ నగరంలో హోలీ పండగ రోజున దారుణ ఘటన చోటు చేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తుతెలియని వ్యక్తి గుడిలోకి వచ్చి 'హ్యాపీ హోలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. దాడికి పాల్పడిన అనంతరం ఆ దుండగుడు అక్కడ్నుంచి పరారయ్యాడు.దాడికి సంబంధించిన దృశ్యాలు ఆలయంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే నిందితుడు అక్కడ్నుంచి జారుకున్నాడు. నిందితుడు క్యాప్ తోపాటు మాస్క్ పెట్టుకోవడం గమనార్హం. నిందితుడు పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు ఎవరు? ఎందుకు దాడి చేశాడనేది తెలియాల్సి ఉంది.కాగా, యాసిడ్ దాడిలో గాయపడిన వ్యక్తి కేకలు వేస్తూ తీవ్ర వేదనను అనుభవించాడు. గాయపడిన నర్సింగ్ రావును స్థానికులు యశోదా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న సైదాబాద్ పోలీసులు ఆలయంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇది ఇలావుండగా, జగిత్యాలలో హోలీ పండగ రోజు విషాద ఘటన చోటు చేసుకుంది. వెల్గుర్తి మండలం భావోజిపల్లి శివారులోని ఎస్సారెస్పీ కాలువలో ఈతకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. స్నేహితులతో కలిసి హోలీ ఆడిన సాగర్ అనే వ్యక్తి ఎస్సారెస్పీ కాలువలోకి స్నానం చేసేందుకు దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో కొట్టుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండుగంటలపాటు గాలింపు చేపట్టగా సాగర్ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పొమ్మనలేక పొగ గుంటూరు మేయర్ కావటి అవుట్

**గుంటూరు :**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావటి మనోహర్ నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు పంపించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీనామా చేయడానికి గల కారణాలను వెల్లడించారు.కార్పొరేషన్‌లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని కావటి మనోహర్ నాయుడు అన్నారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎదుర్కొన్నటువంటి అవమానాలు, పరాభవాలు కార్పొరేషన్ చరిత్రలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ అనుభవించి ఉండరని వాపోయారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని కోరుకుంటోన్నానని మనోహర్ నాయుడు చెప్పారు. పార్టీ మార్పుపైనా మనోహర్ నాయుడు తేల్చి చెప్పారు. పార్టీ మారే ప్రసక్తే లేదని అన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఎన్ని కష్టాలు పెట్టినా వైఎస్ జగన్‌తోనే ఉంటానని ప్రకటించారు.2021లో జరిగిన



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ పార్టీ నుంచి మేయర్ కావటి మనోహర్ నాయుడు ఎన్నికయ్యారు. ఇంకో ఏడాద కాలం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగాల్సి ఉంది. ఈలోపే ఆయన తప్పుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఆయన రాజీనామాకు ప్రధాన కారణం- కార్పొరేషన్ స్టాండంగ్ కమిటీ వ్యవహారశైలేనని చెబుతున్నారు. కొందరు వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు తెలుగుదేశం, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే ఛైర్మన్‌గా వ్యవహరిస్తోన్నారని, ఆయినప్పటికీ- ఆయనకు సమాచారం ఇవ్వట్లేదని తెలుస్తోంది.అదే సమయంలో ఈ నెల 17వ తేదీన స్టాండింగ్ కమిటీ సమావేశం జరుగబోతోంది. స్టాఇందులో కావటి మనోహర్ నాయుడిపై అవిశ్వాసం తీర్మానం సైతం ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో మెజారిటీ స్థానాలు లేకపోవడం వల్ల ఈ తీర్మానం నెగ్గడం లాంఛనప్రాయమేనని, అందుకే కావటి రాజీనామా చేశారని అంటున్నారు.స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా ఈ సమావేశాన్ని ఎప్పుడు, ఎక్కడ నిర్వహించాలనే నిర్ణయాధికారం మనోహర్ నాయుడికే ఉంటుంది. ఆ ప్రొటోకాల్‌ను సైతం అధికారులు పాటించట్లేదని ఆయన చెప్పారు. తన ప్రమేయం లేకుండా స్టాండింగ్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేస్తోన్నారని పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు.

# ఆ మాటకొస్తే జనసేన నిర్వాహణను చూసేది ఆయనే..!!

**పిఠాపురం :**జయకేతనం పేరుతో కాకినాడ జిల్లా పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభ.. సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు చేసిన ప్రసంగాలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి- భవిష్యత్ ముఖచిత్రం ఎలా ఉండబోతోందనే విషయంపై చర్చకు దారి తీసింది. కూటమి భాగస్వామి బీజేపీలో సైతం చర్చనీయాంశమౌతోంది.ఈ సభపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. దాదాపుగా రెండు గంటల పాటు పవన్ కల్యాణ్ ఇచ్చిన ప్రసంగం, చేసిన విమర్శలు, ఆరోపణలపై ఎదురుదాడికి దిగారు. సెటైర్లు సైతం సంధించారు. జనసేనను తెలుగు దేశం పార్టీకి బీ-టీమ్‌గా అభివర్ణి ంచారు. పిఠాపురం జయకేతనం సభలో రెండు గంటల పాటు మాట్లాడారని, ఏం మాట్లాడారో ఆయనకైనా అర్థం అయివుంటుందని తాను అనుకోట్లేదని అంబటి రాంబాబు అన్నారు. 21 సీట్లు గెలుచుకుని 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామంటూ పవన్ కల్యాణ్ సంబర పడుతున్నారని, నిజానికి- టీడీపీలో టికెట్ దక్కని వారికే జనసేన టికెట్లిచ్చిన విషయాన్ని మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు.గెలిచిన 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు చంద్రబాబు మనుషులేనని విమర్శించారు. అసలు జనసేన నిర్వాహణను చూసేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని తేల్చి చెప్పారు అంబటి రాంబాబు. సూపర్ 6, సూపర్ 7.. పథకాలు ఏమయ్యాయో చెప్పకుండా 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించినట్లు గొప్పలు చెప్పుకొంటే సరిపోదని అన్నారు.రాజకీయాల్లోకి వచ్చి ఆరోగ్యం చెడగొట్టుకున్నాడని పవన్ కల్యాణ్ చెప్పుకోవడంలో అర్థం లేదని అంబటి అన్నారు. ఆయన ఆరోగ్యానికి ఏమైందో.. ఎందుకు పాడైందో వెల్లడించాలని అన్నారు. గతంలో హిందీని వ్యతిరేకించిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఎందుకు మద్దతు ఇస్తోన్నాడని, ఉత్తరాది అహంకారం అంటూ హూంకరించిన ఆయన ఇప్పుడు వాళ్లకు ఎందుకు సహకారిగా మారాడని ప్రశ్నించారు.పవన్ సిద్ధాంత ఎక్కడ మొదలైంది.. ఎక్కడికి వెళ్తోందనేది కనీసం ఆయనకైనా బోధపడుతోందా? అని అంబటి అన్నారు. నాలుగు బాషల్లో మాట్లాడిన పవన్ తనను తాను దక్షిణాది రాష్ట్రాల అని ప్రశ్నించారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం, 16 మార్చి 2025





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**రాజంపేట మార్చి 15:-** ప్రతి ఒక్కరూ నివసించే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని బోయినపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి తెలిపారు. ఈరోజు రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (ఎస్.ఏ,ఎస్. ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెల మూడో శనివారం రోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పాఠశాలలో ఈస్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయు లు పాల్గొన్నారు. పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టి, ర్యాలీ నిర్వహించి,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించి, విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

# విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత



**పత్తికొండ మార్చి 16:-** పత్తికొండ ఆదర్శ మరియు బిసి బాలికల వసతి గృహంలో( హాస్టల్ ) విద్యార్థులకు అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు పరీక్ష అట్టలను అందజేశారు. వారు మా బాగా చదివి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు వసతి గృహ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్తాఫ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని విద్యార్థులు చదువుకొని మంచి భవిష్యత్ ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగిందఏఐఎస్ఎఫ్ పత్తికొండ మండల కార్యదర్శి శివ, మండల అధ్యక్షులు రమేష్, మండల ఉపాధ్యక్షులు భాష, పట్టణ కార్యదర్శి రవి, వెంకటేష్, సూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం నివారించాలి

**ప్రొద్దుటూరు మార్చి 15:-** ప్లాస్టిక్ వాడకం నివారించాలని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీరాములపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ శనివారం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ ను ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శివప్రసాద్ రెడ్డి విజిట్ చేసి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ ప్రోగ్రామ్ చేస్తారని, ఈ ప్రోగ్రామ్ కు సంబంధించి ప్రతి నెల ఒక థిమ్ ఇస్తారని ఈ నెలకు సంబంధించి ప్లాస్టిక్ వాడకం నివారించాలని పిలుపునిచ్చారు. కావున సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ఒకవేళ వాడిన సరైన పద్దతిలో డిస్పోజ్ చెయ్యాలని, ఫీల్డ్ లో కూడా ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వాటి వలన జరిగే నష్టాలను గురించి మా సిబ్బంది ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు. అలాగే ప్రతి ఆసుపత్రిలోని అన్ని విభాగలను పరిశుభ్రంగా వుంచాలని తెలిపి సిబ్బందికి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కావున సిబ్బంది మరియు ప్రజలందరూ మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ం – స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దామని తెలిపారు. వైద్యాధికారి డాక్టర్ భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# భక్తులకు అన్న ప్రసాద వితరణ



**మంగళగిరి మార్చ్ 15:-** యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియా ఆప్కో రోడ్డు వద్ద శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం అనంతరం శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఆలయ నిర్వాహకులు పోలన శ్రీనివాసరావు, సుభాషిని దంపతులు గత 18 సంవత్సరాల నుంచి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా కమిటీ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, 3000 మందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, గడదాసు రంగారావు, ఆకుల పానకాలరావు, తోట సురేష్, ఆలయ భక్తబృందం ప్రతినిధులు కౌతరపు రమేష్, గడదాసు భాస్కరరావు, భీమవరపు శ్రీనివాసరావు, హనుమాయమ్మ, బట్టు లక్ష్మణ, గోల్డ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అక్షయ మృతికి కారణం అయిన వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

**- విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి**

**జమ్మలమడుగు మార్చి15 :-** జమ్మలమడుగు పట్టణంలోని నాగుల కట్ట వీధిలో ఉన్న ఎస్సీ హాస్టల్ చదువుకుంటున్న విద్యార్థిని అక్షయ ఆత్మహత్య కు కారణమైన వార్డెన్ పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జి.ఏసుదాస్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి హరి బాబు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక కాంబెల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన అక్షయ అనే విద్యార్థినీకి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 3 నెలల కిందట నాగలకట్టలోని ఇదే ఎస్సీ హాస్టల్ లోని ఇద్దరు విద్యార్థినీలు వాస్మాల్ తాగి ఆత్మహత్య ప్రయత్నంచేయడం జరిగింది. అప్పుడు ప్రభుత్వ అధికారులు హాస్టల్ వార్డెన్ పైన గానీ హాస్టల్ సిబ్బంది పైన ఎలాంటి చర్యలుతీసుకున్నారో తెలియడం లేదు. మళ్లీ 3 నెలలు గడవకముందే మరో ఒక విద్యార్థిని ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని ప్రాణా పాయ స్థితిలో పోరాడి మృతి చెందడం జరిగిందన్నారు. వీటికి కారణమైన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, అలాగే హాస్టల్ సిబ్బంది పైన హాస్టల్ వార్డెన్ పైన ఉన్నత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రభుత్వ ఉన్నత అధికారులు కేవలం ఎస్సీ హాస్టల్లోనే ఇలా ఎందుకు జరుగుతుందో అని ఆరా తీసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన బాధితురాలి కుటుంబానికి కోటిరూపాయలు నష్ట పరిహారం చెల్లిచాలని, అలాగే కుటుంబంలో ఒక్కరికీ ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యాత్మకంగా ఉన్న హాస్టల్ లపై వెంటనే దృష్టి పెట్టీ తగు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, మున్న, సీఐటీయూ నాయకులు కమల్ భాష , శేఖర్ మృతురాలి కుటుంబీకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్ల వాడకంతో పర్యావరణానికి ప్రమాదం

**● మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి**



**జమ్మలమడుగు మార్చి 15:-** ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడటం వల్ల పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని, అందువల్ల ప్లాస్టిక్ కవర్లవాడకం పూర్తిగా నిషేధించాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.స్వర్ణఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఆపేద్దాం -మన భూమిని కాపాడుదాం అన్న నినాదంతో డ్వాక్రా సంఘాల మహిళలు, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జమ్మలమడుగు పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు, ముద్దనూరు రోడ్లలో నిర్వహించి పాత బస్టాండ్ లోని గాంధీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం కమిషనర్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో, దుకాణాలలో ప్రజలు, దుకాణ దారులు ప్లాస్టిక్ కవర్ల వాడడం వల్ల వచ్చే అనర్ధాలపై అవగాహన చేసుకుని ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిగా నిలిపి వేయాలని, జ్యూట్ బ్యాగులు మరియు బట్టల బ్యాగులు వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అలా ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా నిషేధించినప్పుడే మనవంతు పర్యావరనాన్ని కాపాడు కోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని పలు హొటల్లలో, దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వారిపై దాడులు నిర్వహించి దాదాపు 300 కేజీల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని వాటిని కత్తిరించి మళ్ళీ వినియోగించకుండా దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీకి రీసైకిలింగ్ కోసం పంపించినట్లు, ప్లాస్టిక్ కవర్లో వినియోగించే దుకాణదారులపై రూ.6500 అపరాధ రుసుం విధించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సబ్ ఇన్స్పెక్టర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రతి ఒక్కరూ నిషేధించాలి: మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషా



**జమ్మలమడుగు మార్చి 15:-** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లో ప్రతి ఒక్కరూ వాడడం ఇకపై నుంచి మానుకోవాలని అప్పుడే పర్యావరణానికి జరిగే అనర్థాన్ని మనంఅడ్డుకోవచ్చని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రఫిక్ పాషాపేర్కొన్నారు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మన రాష్ట్రములో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల 3వశనివారం స్థానిక ప్రాంతీయ వైద్యాశాల, నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లకు నో చెప్పండి కార్యక్రమం లో భాగంగా ఆసుపత్రి నందు శానిటేషన్ మరియు సిబ్బంది అందరూ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటడం మరియు ఆసుపత్రి ఆవరణంలో ప్లాస్టిక్ కవర్స్ లేకుండా చేసినట్లు తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గురుంచి భయంకరమైన వాస్తవాలు, పర్యావరణముకు ముప్పు, వన్య ప్రాణులకు ఎలా హాని చేస్తాయి, ఆరోగ్య ప్రమాదాలు, ప్రత్యామ్నాయాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డా" యమ్. యల్ నారాయణ రెడ్డి, డా"సూర్య నారాయణ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ యమ్.వి క్రిష్ణారెడ్డి తదితరులు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై వివరించారు. బాధ్యత కలిగిన పౌరులుగా ఏమి చెయ్యాలి, సమాజము యొక్క బాధ్యత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ రామచంద్ర ఆసుపత్రి సిబ్బంది అందరూ పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసినారు

# ఏర్పేడు మండలంలో వైసీపీ నాయకులకు నియోజకవర్గస్థాయి పదవులు

**● శ్రీకాళహస్తి వైసిపి బీసీ సెల్ అధ్యక్షులుగా నల్లపాల్యం శివయ్య**



**ఏర్పేడు మార్చి 15 :-** శ్రీకాళహస్తి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ బీసీ సెల్ అధ్యక్షులుగా ఏర్పేడు సర్పంచ్ నల్ల పాలెం శివయ్యకు స్థానం దక్కింది శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పేడు మండలంలో నలుగురికి నియోజకవర్గస్థాయి పదవులు దక్కాయి. నియోజకవర్గంలో బీసీల సంఖ్య అధికంగా ఉండడంతో బీసీల అభ్యున్నతి కోసం ఏర్పేడు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్యను బియ్యపు మధుసూదన్ రెడ్డి నియోజకవర్గ బీసీల అధ్యక్షుడిగా నల్లపాల్యం శివయ్యను ఎంపిక చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా పలువురు బిసి నాయకులు నల్ల పాలెం శివయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి ఇతర పార్టీ నాయకులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. బూత్ కమిటీ అధ్యక్షులుగా సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు బండారుపల్లి కి చెందిన జి. భత్తి శెట్టికి బూత్ కమిటీ అధ్యక్షుడిగా అరుదైన గౌరవం దక్కింది. గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులుగా సరస్వతీ కండ్రిక కు చెందిన సీనియర్ నాయకులు అరకొండ్రం అయోధ్యను వరించింది. సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా వికృతమాలకు చెందిన సీనియర్ దళిత నాయకుడు టీ రామ్మూర్తికి గుర్తింపు లభించింది. నియోజకవర్గస్థాయిలో నలుగురికి కీలకమైన పదవులు ఏర్పేడు మండలంలో నాయకులకు లభించాయి.

# అవిలాల పంచాయతీలో పరిశుభ్రత ప్రథమ లక్షం:ఎమ్మెల్యే పులివర్తి నానిగ




**తిరుపతి మార్చి 15:-** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని అవిలాల పంచాయతీలో స్వచ్ఛ అవిలాల – స్వర్ణ అవిలాల కార్యక్రమం నిర్వహించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అవిలాల గ్రామపంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే కి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అవిలాల గ్రామ సచివాలయం నుండి శ్రీ చక్ర గార్డెన్ వరకు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని పిల్లల చేత ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని పంచాయతీలలో, గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా "స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. దానిలో భాగంగా అవిలాల పంచాయతీలో "స్వచ్ఛ అవిలాల– స్వర్ణ అవిలాల"లో తడి చెత్త – పొడి చెత్త పై ప్రజలకు సచివాలయ సిబ్బంది అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేసి వారి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని, అందుకొరకు గతంలోనే బుట్టలను ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ప్లాస్టిక్ నివారణ చర్యలు భాగంగా పంచాయతీలో ప్రతి ఇంటికి ప్లాస్టిక్ స్థానంలో గుడ్డ బ్యాగులు వాడే విధంగా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలిసిపోవని, అలాగే సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయని, తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో సినీ హీరో మంచు విష్ణు సందడి

**● ఊటుకూరు భక్తకన్నప్ప ఆలయంలో పూజలు**



**రాజంపేట మార్చి 15:-** భక్తకన్నప్ప సినిమా హీరో మంచు విష్ణు భక్తకన్నప్ప సినిమా యూనిట్ తో కలిసి రాజంపేటకు చేరుకొని సందడి చేశారు. ఇందులో భాగంగా రాజంపేట మండలంఊటుకూరు భక్తకన్నప్ప ఆలయాన్ని సందర్శించి శివునికి స్వయంగా హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మంచు విష్ణు పేరు పై అర్చన చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందుగా ఊటుకూరుకు విచ్చేసినమంచు విష్ణుకు ఊటుకూరు గ్రామ పెద్దలు ప్రజలు ఆయన అభిమానుల మంచు విష్ణుకు భక్త కన్నప్ప చిత్ర యూనిట్ బృంద సభ్యులకు ఘన స్వాగతం పలికారు దీంతో ఊటుకూరు కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుకుంట రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శి తిండిబోయిన కృష్ణ యాదవ్, రాజంపేట పట్టణ అధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, ఈనాడు స్టూడియో శ్రీనివాసరాజు, సుబ్బరాజు లతోపాటు ఊటుకూరు గ్రామ పెద్దలు యువకులు, ప్రముఖ సినీ హీరోలు మంచు మోహన్ బాబు విష్ణు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తకన్నప్ప చరిత్రను నేటి తరానికి చాటి చెప్పేందుకే భక్త కన్నప్ప సినిమాను తీశామని ప్రముఖ సినీ హీరో మంచు విష్ణు తెలిపారు. ఊటుకూరు భక్తకన్నప్ప ఆలయంలో పూజలు అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ ఏప్రిల్ 25వ తేదీన భక్తకన్నప్ప సినిమా రిలీజ్ అవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూసి భక్త కన్నప్ప చరిత్రను తెలుసుకోవాలని చెప్పారు. రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో భక్తకన్నప్ప జన్మించడం గ్రామ ప్రజల అదృష్టమని తెలిపారు. భక్తకన్నప్ప ఊటుకూరు గ్రామంలో జన్మించాడని తెలుసుకొని భక్తకన్నప్ప చిత్ర యూనిట్ బృందం సభ్యులతో ఈరోజు రాజంపేటకు చేరుకొని ఊటుకూరు భక్తకన్నప్ప ఆలయంలో పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఓటుకూరు గ్రామం పెద్దలు భక్తకన్నప్ప ఆలయ అభివృద్ధికి సహకరించాలని మంచు విష్ణు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంచు విష్ణు మాట్లాడుతూ భక్త కన్నప్ప ఆలయ అభివృద్ధికి తప్పకుండా తన వంతు కృషి చేస్తానని ఆమె ఇచ్చారు. ఊటుకూరు గ్రామ పెద్దలతో మంచు విష్ణు మాట్లాడి ఆలయ అభివృద్ధికి ఏ ఏ పనులు చేపట్టాలో అడిగి తెలుసుకుని నోట్ చేసుకున్నారు.

## తిరుమలలో అరుదైన దివ్యక్షేత్రం రోజా దర్శించలేం




**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 63,987 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 26,880 మంది తలనీలాలు సమర్పిం చారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 2.88 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లూ భక్తులతో నిండిపోయాయి. ట్రావెలర్స్ బంగళా వరకూ క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా– తిరుమలలో కుమారధార– పసుపుధార తీర్థ ముక్కోటి ఉత్సవాలు శాస్త్రోక్తంగా ముగిశాయి. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. కుమారధారంలో పుణ్యస్నానాలను ఆచరించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయవ్య దిశలో ఉందీ కుమారధార తీర్థం. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శేషాచలం ప్రకృతి సౌందర్యం మధ్య భక్తులు కుమారధార తీర్థ ముక్కోటిని దర్శించారు. కుమారధార సందర్భంగా ఈ మార్గంలో టీటీడీ ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవకులు, పోలీసులు భక్తుల భద్రతను పర్యవేక్షించారు.భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారాన్ని అందించారు. పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, మంచినీటి వసతిని టీటీడీ అధికారులు కల్పించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు.అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించ లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తుల్న వెళ్లగలిగారు.అదే రోజున తిరుమలలో హోలీ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడవాహనారూఢుడై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించారు. భక్తులను కటాక్షించారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


## రాజధాని అమరావతిలో ఏర్పాట్లు పూర్తి.. : 300 ఆర్టీసీ బస్సులు

**అమరావతి :**అమరావతి శ్రీవారి ఆలయంలో నేడు అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణోత్సవం జరుగనుంది. దీనికి అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఈ సందర్భంగా 27,000 మంది ఆలయానికి వస్తారని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులు శ్రీనివాస కల్యాణోత్సవానికి హాజరయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ బోర్డు సభ్యులు, కార్యనిర్వహణాధికారి శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకన్న చౌదరి ఇదివరకే ఆహ్వానం పత్రికను అందజేశారు.2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఆలయ నిర్మాణానికి వెంకటపాలెంలో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. 2019లో శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆలయాన్ని నిర్మించింది. 2022లో వైభవంగా ప్రారంభించింది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించింది.శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని.. టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు అమరావతిలోనే మకాం వేశారు. పలు దఫాలుగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణాన్ని వీక్షించడానికి వీలుగా భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు.మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో శ్రీవారి ధర్మ రథాలతో ప్రచారం చేయించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.మంచినీరు, మజ్జిగ,



అన్న ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో శ్రీవారి ధర్మ రథాలతో ప్రచారం చేయించారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.కల్యాణోత్సవానికి భజన బృందాలు, శ్రీవారి సేవకులను ఆహ్వానించారు. వారి సేవలను వినియోగించుకుంటారు టీటీడీ అధికారులు. ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా వాహనాలను ఎక్కడ నిలపాలనే విషయాన్ని భక్తులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తారు.జిల్లా, టీటీడీ అధికారులు ప్రత్యేకంగా జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. సీసీ కెమెరాలతో నిరంతరం భద్రతను పర్యవేక్షించనున్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు సులువుగా ఆలయానికి చేరుకోవడానికి ఏపీఎస్ఆర్టీసీ సైత రంగంలోకి దిగింది. అమరావతి గ్రామాల నుంచి వెంకటపాలం ఆలయానికి 300 బస్సులు నడిపిస్తోంది.మరోవంక– తిరుమలలో హోలీ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడవాహనారూఢుడై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించారు. భక్తులను కటాక్షించారు. టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## దారుణం.. పెట్రోల్ పోసుకుని ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం..




**వరంగల్:** బ్యాంకు వారి వేధింపులు తాళలేక కుటుంబం మొత్తం ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన వరంగల్ జిల్లాలో చోటు చేసుకుంది. వరంగల్ నగరానికి చెందిన చిలుకూరి బ్రదర్స్.. "చిలుకూరి బ్రదర్స్ క్లాత్ స్టోర్ ' పేరిట దుకాణం నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపార, కుటుంబ అవసరాల నిమిత్తం ఓ బ్యాంకు నుంచి అప్పుగా కొంత నగదు తీసుకున్నారు. వ్యాపారం నష్టాల్లో కూరుకుపోవడంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లించడం ఇబ్బందిగా మారింది. దీంతో బ్యాంకు ఏజెంట్లు చిలుకూరి బ్రదర్స్ ఇల్లు, దుకాణం వద్దకు వస్తూ వారిని వేధించడం మొదలుపెట్టారు. అందరి ముందే అవమానిస్తూ కించపరిచారు.ప్రతి రోజూ ఇబ్బందులు పెడుతూ వేధించారు ఏజెంట్లు. వారి వేధింపులు తాళలేక సదరు కుటుంబసభ్యులు మొత్తం వరంగల్ చౌరస్తాలో ఆత్మహత్యాయత్నం చేశారు. అంతా కలిసి ఒంటిపై పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. మంటల్లో కాలిపోతూ ఆర్తనాదాలు చేశారు. అయితే అక్కడ ఉన్న స్థానికులు బాధితులను కాపాడే ప్రయత్నం చేశారు. మంటలు ఆర్పివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అనంతరం 108కి సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు. బాధితులను పరీక్షించిన వైద్యులు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు.

# అమెరికా కలలు భారతీయ విద్యార్థుల కష్టాలు!

**అమెరికా :**అమెరికా... ఎందరికో అంతులేని ఆశల గమ్యం. అక్కడి మాస్టర్స్ డిగ్రీ, మంచి ఉద్యోగం, సుఖమైన జీవితం – ఎన్నో కలలు. కానీ, ఈ కలలు ఇప్పుడు వేలాది మంది భారతీయ విద్యార్థులకు పీడకలగా మారుతున్నాయి.వేలాది మంది భారతీయ విద్యార్థులకు, మాస్టర్స్ డిగ్రీ ఉజ్వల భవిష్యత్తుకు తలుపులు తెరుస్తుందని భావించారు. అయితే, ఇది ఇప్పుడు భయంకరమైన ఆర్థిక పరిస్థితిగా మారింది. ఉద్యోగం లేకపోవడం, భారీ రుణాలు, తిరిగి చెల్లించలేని రుణాలతో భారతదేశానికి తిరిగి వెళ్లాలనే భయంతో ఒక భారతీయ గ్రాడ్యుయేట్ తమ బాధను పంచుకున్నారు. తమ కలలను కొనసాగించాలా లేదా వదులుకొని ఇంటికి తిరిగి వెళ్లాలా అనే సందిగ్ధంలో వారు చిక్కుకున్నారు.మార్చి 24 గడువు దగ్గర పడుతుండటంతో ఈ సంవత్సరం వీసా లాటరీ జరిగే అవకాశం లేదు. (ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్) కొంత తాత్కాలిక ఊరటనిస్తుంది, కానీ స్పాన్సర్‌షిప్‌ను హామీ ఇచ్చే యజమాని లేకుండా, ఇది పెద్దగా భరోసా ఇవ్వదు. అనేక కంపెనీలు ప్రస్తుతం అంతర్జాతీయ విద్యార్థులను నియమించడానికి వెనుకాడుతున్నాయి, ఇది ఉద్యోగ వేటను క్రూరమైన అనుభవంగా మారుస్తోంది. రెండవ మాస్టర్స్



డిగ్రీని కొనసాగించడం వంటి ఇతర ఎంపికలు విద్యార్థులను బయటపడే మార్గం లేకుండా మరింత రుణ ఊబిలోకి నెట్టేస్తాయి.ఎంతోమంది విద్యార్థులు ఈ పరిస్థితిలో చిక్కుకున్నారు. లక్షల అప్పులు, ఉద్యోగం లేకపోవడం, తిరిగి ఇండియా వెళ్లలేకపోవడం – నరకం చూస్తున్నారు. రెండవ మాస్టర్స్ చేస్తే, అప్పులు మరింత పెరుగుతాయి. ఏం చేయాలో అర్థం కావడం లేదు. అమెరికాలో చదువుతున్న 3 లక్షల మంది భారతీయ విద్యార్థుల పరిస్థితి ఇలాగే ఉంది. ట్రంప్ ప్రభుత్వం వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో, పరిస్థితి మరింత దిగజారుతోంది. "బతకడమే కష్టంగా ఉంది" అని విద్యార్థులు ఆవేదన చెందుతున్నాడు. ప్రస్తుతం %ఖూ%లో చదువుతున్న 300,000 కంటే ఎక్కువ మంది భారతీయ విద్యార్థులు కళాశాల నుండి బయటకు వచ్చే సమయానికి మరింత దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవచ్చు.ట్రంప్, అతని సహచరులు తమ ఆంక్షల నుండి వెనక్కి తగ్గినట్లు కనిపించకపోవడంతో, మరిన్ని మంది కమ్యూనిటీ సభ్యులు భారతదేశానికి తిరిగి రావాల్సి వస్తుంది. భారతీయ విద్యార్థులు విదేశీ దేశంలో మనుగడ సాగించడానికి కష్టపడుతుండటంతో పరిస్థితి గందరగోళంగా ఉంది.భారతీయ విద్యార్థులు ఒకవైపు ఆర్థిక భారం, మరోవైపు భవిష్యత్తు గురించి భయం – ఈ రెండింటి మధ్య నలిగిపోతున్నారు. ఎన్నో ఆశలతో వచ్చిన వారి కలలు కల్లలవుతున్నాయి. స్వదేశానికి తిరిగి వెళ్లే దారి కూడా మూసుకుపోతోంది.

# కొమ్మాల జాతరలో ఉద్రిక్తత.. పోలీస్ కాల్పుల వార్తలు, వారికి సీపీ హెచ్చరిక!



**వరంగల్ జిల్లా :**వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద నేడు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. కొమ్మాల జాతరను పురస్కరించుకొని ప్రభ పండ్లను ప్రదర్శనగా తీసుకొని వెళుతున్న క్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభలు, కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్ల ప్రదర్శన ఉద్రిక్తతలకు కారణమైంది.కొమ్మాల జాతరలో ఉద్రిక్తతవరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల జాతరను పురస్కరించుకొనీ రాజకీయ పార్టీలు ప్రభ బండ్ల ప్రదర్శనను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తాయి. అయితే దుగ్గొండి మండలం గిర్నిబావి వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు పోటాపోటీగా ప్రదర్శన నిర్వహించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. ఇరు పార్టీల కార్యకర్తలు బాహాబాహికి దిగడంతో పోలీసులు లాఠీచార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నాఇక పోలీసుల తీరును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ధర్నాకు దిగారు. అధికార పార్టీకి అండగా ఉండి, కావాలని బీఆర్ఎస్ నాయకుల పైన లాఠీచార్జి చేశారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే కొమ్మాల జాతరలో పోలీసులు కాల్పులు జరిపారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. సోషల్ మీడియాలో, మీడియాలో పలువురు దీనిపైన వార్తలు రాస్తున్నారు. దీంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ స్పందించారు.పోలీసుల కాల్పుల పైన వరంగల్ సీపీ క్లారిటీకొమ్మాలలో జరిగిన ఘర్షణకు సంబంధించిన వివరాలను వెల్లడించి పోలీసుల కాల్పుల పైన క్లారిటీ ఇచ్చారు. వరంగల్ జిల్లాలో కొమ్మాల జాతర సందర్భంగా ఈ రోజు ప్రభలను తీసుకువెళ్ళే క్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ జరిగింది. అయితే ఈ ఘటనలో పోలీసులు కాల్పులు జరిపినట్టు ప్రచారం జరుగుతుంది. దీనిపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రభబండ్ల తోపులాట ఘటనపై సీపీ చెప్పిందిదేనేడు గిర్నిబావి ప్రాంతంలో ప్రభ బండ్లు వరుస క్రమంలో తరలి వెళ్లే క్రమంలో కొంత వ్యక్తులు మంది అత్యుత్సాహం ప్రదర్శించారన్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసుల ఆదేశాలను పాటించకుండా ముందుకు వెళ్లే క్రమంలో పోలీసులకు ప్రభ బండ్లను తరలించే వారి మధ్య తోపులాట జరిగిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాని ఈ సంఘటన లో ఎలాంటి పోలీస్ కాల్పులు జరగలేదన్నారు.వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలుకొన్ని ప్రచార మాధ్యమాలలో ఈ సంఘటనలో కాల్పులు జరిగినట్లుగా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో తప్పుడు వార్తలను ప్రచా రం చేస్తున్నారన్నారు. ఎవరైనా ప్రజలను ఆందోళన కలిగించే రీతిలో వార్తలు రాసినా, సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెట్టి నా, వార్తలు రాసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసు కుం టామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

# తెలంగాణకు మరో యునెస్కో గుర్తింపు.. నిలువు రాళ్లకు చోటు.. అంత ప్రత్యేకత ఏంటి?

**నారాయణపేట :** యునెస్కో వారసత్వ జాబితాలో తెలంగాణలోని రామప్ప ఆలయం 2021లో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు నారాయణపేట జిల్లాలోని ముడమాల్ నిలువురాళ్లు ఆ జాబితాలో చోటు దక్కించుకునేందుకు ఓ అడుగుదూరంలో ఉన్నాయి. తెలంగాణలోని నారాయణపేట జిల్లాలోని ముడమాల్ మెగాలిథిక్ మెన్‌హిర్లు లేదా నిలబడి ఉన్న రాళ్లు సుమారు 3,500 నుంచి 4,000 సంవత్సరాల నాటివి. భారత్ నుంచి యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడ్డాయి. భవిష్యత్‌లో యునెస్కో గుర్తింపు కోసం నామినేట్ చేయాలనుకుంటున్న ముఖ్యమైన వారసత్వ ప్రదేశాల జాబితాగా ఈ తాత్కాలిక జాబితా పని చేస్తుంది. యునెస్కో వారసత్వం ట్యాగ్ కోసం స్థలాన్ని పరిగణించే ముందు తాత్కాలిక జాబితాలో చేర్చడం తప్పనిసరి దశ కావడం గమనార్హం.ముడమాల్ నిలువు రాళ్లు ఆదిమ మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనమని పరిశోధకలు చెబుతున్నారు. శిలాయుగంలో వాతావరణ మార్పులు, రుతువులు, కాలాలను గుర్తించడానికి ఆదిమ మానవులు వీటిని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుపుతున్నారు. ముడమాల్ యునెస్కో ప్రపంచ వారసత్వం ట్యాగ్‌ను తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రొఫెసర్ కేపీ రావు వెల్లడించారు. ప్రపంచ వారసత్వ ట్యాగ్ కోసం ప్రతిపాదనను ఇప్పటికే భారత పురావస్తు సర్వేకు పంపినట్లు తెలిపారు. 2025లో



యునెస్కో ప్రపంచ వారసత్వ కేంద్ర భారతదేశ తాత్కాలిక జాబితాలో ఆరు ఆస్తులలో ముడమాల్ నిలువు రాళ్లు ఒకటి. మిగిలిన ఐదు ఆస్తులు ఛత్తీస్‌గఢ్ లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, పలు రాష్ట్రాలలోని అశోకన్ ఎడిక్ట్ సైట్లు, మధ్యప్రదేశ్,ఒడిశాలోని చౌసత్ యోగిని దేవాలయాలు, పలు రాష్ట్రాలలోని గుప్త దేవాలయాలు, మధ్యప్రదేశ్–ఉత్తరప్రదేశ్ లో బుందేలా ప్యాలెస్ కోటలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 11న యునెస్కో వారసత్వ సదస్సుకు ముడమాల్ నిలువురాళ్లపై పత్రాలు సమర్పించింది. భారత్ నుంచి ఇప్పుడు 62 స్థలాలు తాత్కాలిక జాబితాలో ఉన్నాయి.హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కేపీ రావు ప్రకారం.. 3,500 ఏళ్ల నాటి ముడమాల్ నిలువురాళ్ల దక్షిణ భారతదేశంలోం అతిపెద్ద మెగాలిథిక్ యుగం శ్మశానవాటికగా ఉండవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ కేపీ రావు 2003 నుంచి నిలువురాళ్లపై పరిశోధన చేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలలో అనేత పరిశోధనా పత్రాలను సమర్పించారు. పురావస్తు ఔచిత్యంతో పాటు ఈ రాళ్లకు ఖగోళ ప్రాముఖ్యత కూడా ఉందని ఆయన చెప్పారు. నిలువు రాళ్లతో పాటు.. వృత్తాకార నిర్మాణాలలో ఉంచబడిన చిన్న రాళ్లు, 80 ఎకరాల విస్తీర్ణంలో కొన్ని అమరికలలో ఉంచబడినట్లు కనిపించే వేలాది బండరాళ్లు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆ ప్రదేశం ప్రత్యేకతను సూచిస్తాయి. 10 నుంచి 14 అడుగుల ఎత్తు ఉన్న 80 నిలువురాళ్లు ఉన్నాయి. ఈ రాళ్లను 20 నుంచి 25 అడుగుల దూరంలో వరుసగా అమర్చబడి ఉన్నాయి.స్థానికంగా ఉండే ముడమాల్ గ్రామస్థులు.. స్థానిక దేవతను కొందరు అగౌరవపరిచిన తర్వాత రాళ్లుగా మారిపోయారని నమ్ముతారు. కాలక్రమేణా స్థానిక సమాజాలు ఈ రాళ్లను వారి సాంస్కృతిక వారసత్వంతో ముడిపెట్టాయి. వాటిని వారి నమ్మకాలు, ఆచారాలలో చేర్చారు. స్థానిక ప్రజలు ఈ రాళ్లను పవిత్రంగా భావిస్తున్నారు. వారు వాటిని "నిలువురాళ్ల తిమ్మప్ప" అని పిలుస్తున్నారు. ఓ ప్రత్యేక ఆకారంలో ఉన్న రాయిని ఎల్లమ్మగా పూజిస్తున్నారు. రాళ్లకు, స్థానిక నమ్మకాలకు మధ్య ఉన్న ఈ సం బంధం ఆ ప్రాంతం యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రదర్శిస్తుంది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం.. రోబోలతో గాలిస్తున్నా.. తాజా పరిస్థితి ఇదే!




**హైదరాబాద్ :**ఎస్ఎల్బీసీ టన్నెల్ పైకప్పు కూలిన ఘటనలో సొరంగంలో చిక్కుకుపోయిన వారి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నేటితో ఈ రెస్క్యూ ఆపరేషన్‌కు 22వ రోజు. రోజులు గడుస్తున్నా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నా ఇంకా సొరంగంలో చిక్కుకుపోయిన కార్మికుల జాడ పూర్తిగా తెలియలేదు.టన్నెల్ లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్21 రోజులుగా దేశంలోనే నిష్ణాతులైన వివిధ ఏజెన్సీ ల సహాయంతో సొరంగంలో కూరుకుపోయిన కార్మికుల కోసం వెతుకుతున్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ సొరంగంలోని పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.ఇప్పటికే టన్నెల్లోకి పంపిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబోకు అనుసంధానంగా 30 హెచ్పి సామర్థ్యం గల లిక్విడ్ రింగ్ వాక్యూమ్ ట్యాంక్ తో కూడిన యంత్రాన్ని సహాయక చర్యల కోసం శుక్రవారం సొరంగంలోకి పంపారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్లో రెస్క్యూ ఆపరేషన్ మరో రెండు రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న యంత్రాలు మట్టిని వేగంగా సమర్థవంతంగా తొలగిస్తాయని భావిస్తున్నారు.మట్టిని తొలగించే పనిలో రెస్క్యూ బృందాలుడి1, డి2 ల వద్ద ఇప్పటికే సింగరేణి హైడ్రా, ర్యాట్ హోల్ మైనర్స్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు నాలుగు మీటర్ల లోతులో మట్టిని తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను కట్ చేసి బయటకు తరలిస్తున్న క్రమంలో లోపల రెస్క్యూ ఆపరేషన్ కాస్త ఆలస్యంగా నడుస్తుంది. కార్మికులు తవ్విన మట్టిని ఎప్పటికప్పుడు పొక్లెయినర్ సహాయంతో బయటకు తెస్తున్నారు.రెస్క్యూ ఆపరేషన్ మరో రెండు రోజులు పట్టే అవకాశంఇప్పటివరకు రెండు మృతదేహాలను బయటకు తీసుకురాగా, ఇంకా 6 మృతదేహాలను గుర్తించవలసి ఉంది. గత 22 రోజులుగా కేంద్ర, రాష్ట్ర రెస్క్యూ బృందాలు అవిశ్రాంతంగా శ్రమ చేస్తున్నప్పటికీ ఇంకా మృతదేహాలను బయటకు తెచ్చి కుటుంబ సభ్యులకి అందించలేకపోయారు.

# మనసు మార్చుకున్న రోహిత్.. ఒక్కసారిగా ప్లాన్ చేంజ్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ యూ-టర్న్ తీసుకున్నట్లు తెలుస్తోంది. సారథ్యం విషయంలో అతడు వెనక్కి తగ్గాడని వినిపిస్తోంది. ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పిన హిట్‌మ్యాన్.. వన్డేలు, టెస్టుల్లో కొనసాగుతున్నాడు. ఇటీవలే 50 ఓవర్ల ఫార్మాట్‌లో చాంపియన్స్ ట్రోఫీని టీమిండియాకు అందించిన రోహిత్.. ఈ ఫార్మాట్‌లో మరో రెండేళ్ల పాటు ఆడాలని అనుకుంటున్నాడట. వన్డే వరల్డ్ కప్-2027లో ఆడాలని భావిస్తున్నాడట. అయితే టెస్ట్ సారథ్యంలో విషయంలో ముందు తీసుకున్న నిర్ణయాన్ని అతడు వెనక్కి తీసుకున్నాడని వినిపిస్తోంది. దీని గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మనసు మారిందిలాంగ్ ఫార్మాట్‌లో వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడిన రోహిత్.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆఖరి టెస్ట్ నుంచి తప్పుకున్నాడు. దీంతో భవిష్యత్తులో టెస్టుల్లో ఆడినా.. సారథ్య బాధ్యతల నుంచి తప్పుకుంటాడనే పుకార్లు వినిపించాయి. బీసీసీఐ పెద్దలు కూడా జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్ చేసి.. హిట్‌మ్యాన్‌ను బ్యాటర్‌గా కంటిన్యూ చేయాలని భావిస్తున్నట్లు గాసిప్స్ వచ్చాయి. అయితే ఒక్క సక్సెస్‌తో అంతా మారిపోయిందని తెలుస్తోంది.



చాంపియన్స్ ట్రోఫీ-2025లో విజేతగా నిలవడంతో రోహిత్ మనసు మార్చుకున్నాడని సమాచారం.సక్సెస్ ఇచ్చిన కిక్‌తో..టెస్టుల్లోనూ టీమిండియాను లీడ్ చేయాలని అనుకుంటున్నాడట రోహిత్. కెప్టెన్ పోస్ట్‌లో మరికొన్నాళ్లు కంటిన్యూ అవ్వాలని భావిస్తున్నాడట. చాంపియన్స్ ట్రోఫీలో అతడు జట్టును నడిపిన తీరు, బ్యాటింగ్‌లో చెలరేగిన విధానం చూసి సెలెక్షన్ కమిటీ, బీసీసీఐ పెద్దలు కూడా టెస్ట్ కెప్టెన్‌గా అతడ్ని కంటిన్యూ చేయాలని డిసైడ్ అయ్యారట. చాంపియన్స్ ట్రోఫీ గెలుపు లేకపోతే రోహిత్ యూ-టర్న్ తీసుకునేవాడు కాదని తెలుస్తోంది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై విక్టరీ ఇచ్చిన కిక్.. లాంగ్ ఫార్మాట్‌లోనూ అగ్రెసివ్‌గా ముందుకెళ్లాలనే ఆలోచన అతడిలో కలిగేలా చేసిందని సమాచారం. ఒక్క విజయం రోహిత్‌లో ఎనలేని స్ఫూర్తి, నమ్మకాన్ని నింపిందని వినిపిస్తోంది. ఇకపోతే, ఐపీఎల్-2025లోనూ దుమ్మురేపాలని చూస్తున్నాడు హిట్‌మ్యాన్. చాంపియన్స్ ట్రోఫీ ఫామ్‌నే క్యాష్ రిచ్ లీగ్‌లోనూ కంటిన్యూ చేయాలని అనుకుంటున్నాడు. అతడు క్లిక్ అయితే ముంబై ఇండియన్స్‌కు ఢోకా ఉండదనే చెప్పాలి.

# కొత్త బిజినెస్ స్టార్ట్ చేసిన అయ్యర్.. వాళ్లే టార్గెట్‌గా..

టీమిండియా స్టార్లకు మంచి ఫ్యాషన్ సెన్స్ ఉంది. ఇది వాళ్లు ధరించే బట్టలు, వాచ్‌లు, క్యాప్స్ లాంటి వాటిని చూసి చెప్పొచ్చు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ లాంటి వాళ్లు ఎప్పటికప్పుడు ట్రెండ్ సెట్ చేస్తుంటారు. డిఫరెంట్ క్లోత్స్‌తో ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేస్తుంటారు. ఇక్కడితో వాళ్లు ఆగిపోలేదు.. దీన్నే బిజినెస్ ఐడియాగానూ మార్చుకున్నారు. ఇప్పటికే కోహ్లీ క్లోత్ బిజినెస్‌లోకి అడుగుపెట్టాడు. తాజాగా అయ్యర్ కూడా కొత్త వ్యాపారం మొదలుపెట్టాడు. అతడు స్టార్ట్ చేసిన బిజినెస్ ఏంటనేది ఇప్పుడు చూద్దాం..అదే లక్ష్యంగా..క్లోతింగ్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు అయ్యర్. హ్యూమన్ అనే కంపెనీతో కొలాబొరేట్ అయ్యాడీ స్టార్ బ్యాటర్. కొత్త ఫ్యాషన్ కలెక్షన్‌ను యూత్‌కు పరిచయం చేయడమే టార్గెట్‌గా తాము ఒక్కటయ్యామని హ్యూమన్-అయ్యర్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్యాషన్,


పర్సనల్ ఎక్స్‌ప్రెషన్ ఉట్టిపడేలా తమ ఉత్పత్తులు ఉంటాయని హ్యూమన్ సంస్థకు చెందిన ప్రణవ్ మిశ్రా తెలిపారు.ఎంతో ఇష్టంహ్యూమన్-అయ్యర్ భాగస్వామ్యంలో రూపొందుతున్న దుస్తుల్లో టీషర్ట్స్‌తో పాటు షర్ట్స్, బాటమ్స్ ఉంటాయని ప్రణవ్ పేర్కొన్నారు. యూత్‌కు నచ్చేలా స్ట్రీట్ ఫ్యాషన్ ఉట్టిపడేలా వీటిని డిజైన్ చేశామన్నారు. 'ఇదో అద్భుతమైన అనుభవం. ఫ్యాషన్ అంటే ముందు నుంచి నాకు ఇష్టం. హ్యూమన్ టీమ్‌తో కలసి పని చేయడం వల్ల ఫ్యాషన్‌ను మరింతగా అర్థం చేసుకున్నా. ప్రతి చిన్న విషయాన్ని వాళ్లు లోతుగా అధ్యయనం చేస్తారు. కళను ఫ్యాషన్‌తో వాళ్లు జోడించిన తీరు చాలా ప్రత్యేకంగా అనిపించింది' అని అయ్యర్ చెప్పుకొచ్చాడు. కాగా, గతేడాది ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడిన శ్రేయస్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఈ



సీజన్ మార్చి 20న మొదలుకానుంది. కానీ అయ్యర్ టీమ్ మాత్రం 25వ తేదీన గుజరాత్ టైటాన్స్‌తో జరిగే మ్యాచ్‌తో తమ ప్రయాణాన్ని షురూ చేయనుంది.

# సన్‌రైజర్స్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్.. తెలుగోడు వచ్చేస్తున్నాడు

ఐపీఎల్ కొత్త సీజన్‌కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అదిరిపోయే న్యూస్. సింగిల్ హ్యాండ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసే తెలుగోడి రాక ఖాయమైంది. టోర్నమెంట్‌లో ఆడతాడో లేదో అనుకుంటే తొలి మ్యాచ్ నుంచే బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నాడా ధమాకా ప్లేయర్. ఇక ఎస్ఆర్‌హెచ్‌ను ఆపడం అంత ఈజీ కాదు. టోర్నీ ఆరంభానికి ముందే ఆరెంజ్ ఆర్మీ క్యాంప్‌లో అంత జోష్, పాజిటివ్ ఎనర్జీ నింపుతున్న ఆ ప్లేయర్ మరెవరో కాదు.. తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డి. ఈ ఐపీఎల్‌లో అతడు ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. దీని గురించి మరింతగా తెలుసుకుందాం..బోర్డు నుంచి క్లియరెన్స్‌పక్కటెముకల నొప్పి వల్ల ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు నితీశ్ రెడ్డి. ఫస్ట్ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ చేయని తెలుగోడు.. సెకండ్ టీ20 కోసం ప్రాక్టీస్ చేస్తుండగా గాయం బారిన పడ్డాడు. మిగిలిన



మ్యాచులతో పాటు మొత్తం వన్డే సిరీస్‌కు కూడా అతడు దూరమయ్యాడు. ఒకవేళ ఇంజ్యూరీ కాకపోయి ఉంటే చాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా దుబాయ్ ఫ్లైట్ ఎక్కేవాడు నితీశ్. కానీ ఆ చాన్స్ లేకుండా పోయింది.

ఐపీఎల్-2025లో అతడు ఆడతాడా.. లేదా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో ఎస్ఆర్‌హెచ్‌కు గుడ్ న్యూస్. బీసీసీఐ నుంచి నితీశ్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వచ్చిందని వినిపిస్తోంది.అన్ని టెస్టులు పాస్‌బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో జరిగిన ఫిట్‌నెస్ టెస్టులను నితీశ్ రెడ్డి సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేశాడని సమాచారం. బోర్డు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యో-యో టెస్టులో కూడా తెలుగోడు పాస్ అయినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ క్లియరెన్స్ రావడంతో ఐపీఎల్-2025లో ఆడేందుకు నితీశ్ సిద్ధమవుతున్నాడని వినిపిస్తోంది. త్వరలోనే ఎస్ఆర్‌హెచ్ టీమ్‌తో అతడు జాయిన్ కానున్నాడట. అతడి రాకపై అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక అరాచకమేనని ప్రత్యర్థి జట్లకు వార్నింగ్ ఇస్తున్నారు. కాగా, గతేడాది ఆఖర్లో జరిగిన మెగా ఆక్షన్‌కు ముందు నితీశ్‌ను రూ.6 కోట్లకు అట్టిపెట్టుకుంది ఆరెంజ్ ఆర్మీ.

# పసిడి రికార్డు పరుగు

**న్యూఢిల్లీ:** బంగారం ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ తొలిసారిగా 3,000 డాలర్ల మైలురాయిని దాటింది. శుక్రవారం ఒక దశలో 0.6 శాతం పెరుగుదలతో 3,009.10 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. సిల్వర్ కూడా ఒక శాతానికి పైగా పెరిగి 34.65 డాలర్లకు ఎగబాకింది. ట్రంప్ సుంకాల వడ్డనతో అంతర్జాతీయంగా పెరిగిన వాణిజ్య ఉద్రిక్తతలతో పాటు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే సమీక్షలో ప్రామాణిక వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు తాజా గోల్డెన్ ర్యాలీకి ఆజ్యం పోశాయి. ఎందుకంటే, ఆర్థిక అనిశ్చితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా బంగారానికి పేరుంది. ఇందుకుతోడు, అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లు భారీగా దిద్దుబాటుకు లోనవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను ఈ విలువైన లోహాల్లోకి మళ్లిస్తుండటంతో బంగారం, వెండికి డిమాండ్ అనూహ్యంగా పెరిగి గత రెండు వారాలుగా ధరలు వేగంగా ఎగబాకుతున్నాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ఆయా దేశాల సెంట్రల్ బ్యాంక్‌లు సైతం పసిడి నిల్వలను భారీగా పెంచుకుంటూ వస్తుండటం ప్రస్తుత గోల్డ్ ర్యాలీకి మరో కారణమని వారన్నారు.ఏడాది చివరి నాటికి 3,300 డాలర్లకు!?అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఈ ఏడాదిలో ఇప్పటివరకు 14 శాతానికి పైగా పెరిగింది. ట్రంప్ సుంకాలతో మున్ముందు ఆర్థిక అనిశ్చితులు మరింత తీవ్రతరమయ్యే అవకాశాలున్నాయి. ఇందుకుతోడు, అమెరికా మళ్లీ ఆర్థిక మాంద్యంలోకి జారుకోవచ్చున్న అంచనాలూ ఉన్నాయి. ఇదే గనక



జరిగితే, బంగారం, వెండి ధరలు మరింత ఎగబాకడం ఖాయమని బులియన్ విశ్లేషకులు అంటున్నారు. వచ్చే వారమూ గోల్డ్ ర్యాలీ కొనసాగవచ్చని శాక్సో బ్యాంక్ కమోడిటీ విభాగ అధిపతి అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు. కాగా,

అంతర్జాతీయ బ్యాంకింగ్, ఆర్థిక సేవల సంస్థ ఏఎన్‌జెడ్ ఈ ఏడాది గోల్డ్ టార్గెట్‌ను 3,050 డాలర్లుగా అంచనా వేసింది.

మన దగ్గర రూ.లక్ష దాటుద్దా..?అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా దేశీయంగానూ పసిడి ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠానికి చేరాయి. హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.1,200 పెరుగుదలతో దాదాపు రూ.90,000 (రూ.89,780)కు చేరింది. 22 క్యారెట్ల లోహం రూ.82,300 పలికింది. కిలో వెండి రూ.1.12 లక్షలకు ఎగబాకింది. బులియన్ విశ్లేషకుల అంచనాల ప్రకారం.. ఈ ఏడాది చివరినాటికి అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ 3,300 డాలర్లకు చేరితే, దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం రూ.లక్ష దాటే అవకాశాలున్నాయి.నగలపై భారీ డిస్కౌంట్లుపసిడి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి పెరగడంతో స్వర్ణాభరణాలకు గిరాకీ భారీగా తగ్గిందని, కస్టమర్లు వెల్లడించారు.


# బుర్ర వాడకపోతే కెరీర్ షెడ్డుకే.. బుమ్రాపై ఆసీస్ లెజెండ్ సీరియస్



క్రికెట్‌లో గాయాలు సహజమే. జెంటిల్మన్ గేమ్‌లో ఇంజ్యూరీలు కామన్. ముఖ్యంగా పేస్ బౌలర్లు ఎక్కువగా గాయాల బారిన పడుతుం టారు. ఇలా ఇంజ్యూరీ బారిన పడిన కొందరు ఆటగాళ్లు తిరిగి మునుపటి స్థాయిలో రాణించలేక కనిపించకుండా పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇటీవల కాలంలో భారత పేసర్లు ఇలాగే గాయాల పాలవుతున్నారు. వెటరన్ పేసర్ ఇంజ్యూరీ తర్వాత రీఎంట్రీ ఇచ్చి రాణించాడు. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఇప్పుడు రికవరీ స్టేజ్‌లో ఉన్నాడు. ఈ నేపథ్యంలో అతడ్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు కంగారూ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్. ఇంతకీ అతడు ఏమన్నాడంటే..ఫోకస్ చేయాలెవెన్ను నొప్పి కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి పూర్తిగా దూరమయ్యాడు బుమ్రా. ఇంకా ఫుల్‌గా రికవర్ కాకపోవడంతో ఐపీఎల్-2025లో ఆరంభ మ్యాచులకు అతడు దూరమయ్యే చాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆసీస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బుర్ర వాడకపోతే బుమ్రా కెరీర్ షెడ్డుకే అని హెచ్చరించాడు. అతడు స్మార్ట్‌గా ఉండాలని.. తన శరీరాన్ని కాపాడుకోవడంపై ఫోకస్ చేయాలని సూచించాడు. భారత జట్టుకు బుమ్రా అవసరం ఎంతగానో ఉందని స్పష్టం చేశాడు.వర్కౌట్ కాదు'బుమ్రా తన శరీరం మీద ఎక్కువ ఒత్తిడి పెడతాడు. గాయాల బారిన పడకుండా కొన్నిసార్లు బాగానే మేనేజ్ చేశాడు. కానీ బ్యాడ్ లక్. ప్రతిసారీ అలా చేయడం వర్కౌట్ కాదు. ఇంజ్యూరీ నుంచి రికవర్ అయి తిరిగి రావడానికి ఎంత సమయం పడుతుందో అతడికి బాగా తెలుసు. జిమ్‌లో ఎంత సేపు శ్రమించాలనేదీ బుమ్రాకు ఐడియా ఉంది. అతడు ఇప్పుడు కుర్రాడేమీ కాదు. ఇక మీదట అతడు మరింత తెలివిగా, జాగ్రత్తగా వ్యవహరించాలి. గ్రౌండ్‌లోనే కాదు.. బయట కూడా మరింత కష్టపడాలి' అని మెక్‌గ్రాత్ సూచించాడు.

# కూర్చున్న కొమ్మను నరుక్కుంటున్న రాహుల్.. తెలిసే చేస్తున్నాడా..

టీమిండియా స్టార్ కేఎల్ రాహుల్ ఇప్పుడు నయా టార్గెట్ మీద ఫోకస్ చేస్తున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ-2025లో దుమ్మురేపిన ఈ స్టైలిష్ బ్యాటర్.. త్వరలో మొదలయ్యే ఐపీఎల్-2025లోనూ అదరగొట్టాలని చూస్తున్నాడు. లక్నో సూపర్ జియాంట్స్ నుంచి ఢిల్లీ క్యాపిటల్స్‌కు మారిన రాహుల్.. డీసీ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అనుకుంటున్నాడు. మంచి స్కోర్లు బాదుతూ ఆ టీమ్ సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నాడు. అయితే అతడు చేజేతులా కెరీర్ నాశనం చేసుకుంటున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి కారణం ఏంటనేది ఇప్పుడు చూద్దాం..కావాలనే వదులుకున్నాడా..ఐపీఎల్-2025కు ముందు నిర్వహించిన మెగా ఆక్షన్‌లో రాహుల్‌ను రూ.14 కోట్ల ధర చెల్లించి సొంతం చేసుకుంది ఢిల్లీ క్యాపిటల్స్. ఇంతకుముందు సారథిగా ఉన్న రిషబ్ పంత్‌ను వదిలేసి రాహుల్‌ను తెచ్చుకుంది డీసీ. దీంతో కొత్త సీజన్‌లో అతడే కెప్టెన్‌గా ఢిల్లీని ముందుండి నడిపిస్తాడని అంతా అనుకున్నారు. కెప్టెన్సీ ఎక్స్‌పీరియెన్స్ ఉంది కాబట్టి అతడ్ని సారథిగా నియమించడం పక్కా అని భావించారు. కానీ అనూహ్యంగా అక్షర్ పటేల్‌ను కెప్టెన్ చేసింది డీసీ. దీంతో అంతా షాక్ అయ్యారు. దీని వెనుక అసలు నిజం తెలిసి మరింత ఆశ్చర్యానికి గురవుతున్నారు. రాహుల్ కెప్టెన్సీ వద్దనుకోవడంతోనే అక్షర్‌కు ఆ చాన్స్ దక్కిందని వినిపిస్తోంది.ఎందుకిలా చేస్తున్నాడు..రాహుల్‌కు కెప్టెన్సీ కొత్త కాదు. 2 సీజన్లు పంజాబ్ కింగ్స్‌కు, మరో రెండు సీజన్లు లక్నోకు సారథిగా వ్యవహరించాడతను. ఈ అనుభవం వల్లే కొన్ని సిరీస్‌ల్లో భారత జట్టుకు నాయకత్వం వహించే అవకాశాన్ని అతడు దక్కించుకున్నాడు. కానీ ఇప్పుడు డీసీ సారథ్యానికి అతడు కావాలనే దూరంగా ఉండటం తప్పుడు సంకేతాలను ఇస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే, చాంపియన్స్ ట్రోఫీలో రాణించడం ద్వారా వన్డే, టెస్ట్ టీమ్‌లో కేఎల్ పర్మినెంట్ బెర్త్ కన్ఫర్మ్ అయినట్లేనని అంటున్నారు. దీంతో ఫ్యూచర్‌లో కెప్టెన్సీ చాన్సుల్ని కొట్టిపారేయలేం. కానీ తాజా నిర్ణయంతో తనకు సారథ్యం మీద మోజు, ఆసక్తి లేదని అతడు చెప్పకనే చెప్పినట్లయింది. దీని వల్ల ఐపీఎల్‌లోనే కాదు.. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించే సమయంలోనూ అతడ్ని కేవలం బ్యాటర్, కీపర్‌గానే కంటిన్యూ చేసే అవకాశాలు ఉంటాయి. అందుకే కెప్టెన్సీని వదులుకొని అతడు కెరీర్ నాశనం చేసుకుంటున్నాడనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# గ్రౌండ్‌లో బూతులు.. కావాలనే తిడతాడా.. క్లారిటీ ఇచ్చిన రోహిత్




క్రికెట్‌లో ఒక్కో కెప్టెన్‌ది ఒక్కో శైలి. కొందరు కూల్‌గా అన్ని వ్యవహారాలు చక్కబెడితే.. మరికొందరు అగ్రెషన్ చూపిస్తారు. మహేంద్ర సింగ్ ధోని లాంటి అరుదైన సారథులు ఎంత ప్రెజర్ ఉన్నా తాము కూల్‌గా ఉంటూ, ఇతర ఆటగాళ్లనూ అలాగే ఉంచుతారు. విరాట్ కోహ్లీ వంటి కెప్టెన్స్ దూకుడు కనబరుస్తూ, సహచరులనూ అదే తోవలో నడిపించి కావాల్సిన రిజల్ట్ రాబడతారు. ఈ రెండింటినీ కలిపితే అది రోహిత్ శర్మ స్టైల్ ఆఫ్ కెప్టెన్సీ అనొచ్చు. టీమ్‌ను కూల్‌గా నడిపిస్తూనే అవసరమైన సమయంలో అగ్రెషన్ డోస్‌నూ పెంచుతుంటాడు. ఈ క్రమంలో పలుమార్లు బూతులు, తిట్ల దండకం అందుకున్న సందర్భాలూ ఉన్నాయి. దీనిపై తాజాగా రియాక్ట్ అయ్యాడు హిట్‌మ్యాన్.మేమంతా ఫ్యామిలీగ్రౌండ్‌లో కొన్నిసార్లు ఎమోషనల్ అవుతుంటానని రోహిత్ చెప్పాడు. మ్యాచ్ కండీషన్స్‌ను బట్టి భావోద్వేగానికి గురవుతుంటానని తెలిపాడు. ఇలా ఎమోషనల్ అయిన సందర్భాల్లో కొన్నిసార్లు పరుష పదాలు వాడాల్సి వస్తుందన్నాడు హిట్‌మ్యాన్. అయితే అభ్యంతకర పదాలు వాడినంత మాత్రాన తప్పుగా అనుకోవాల్సిన పని లేదన్నాడు. తామంతా ఒక టీమ్ అని.. దేశం కోసం కలసి ఆడుతున్నామనే భావన లోలోపల ఉంటుందన్నాడు రోహిత్. తాము ఒక జట్టు మాత్రమే కాదు.. ఫ్యామిలీ కూడా అని స్పష్టం చేశాడు. ఎవరి మీదైనా తాను సీరియస్ అయినా, ఏమైనా అనేసినా అది తీవ్రంగా భావించొద్దన్నాడు. తామంతా సోదరులమని, ఒక కుటుంబంలో ఉండే ఎమోషన్స్, బాండింగ్, రెస్పెక్ట్ తమ మధ్య ఉందన్నాడు రోహిత్. కాగా, ఐపీఎల్-2025 కోసం సన్నద్ధమవుతున్నాడు హిట్‌మ్యాన్. నయా సీజన్‌లో రెచ్చిపోయి ఆడాలని అనుకుంటున్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఫామ్‌నే అక్కడా కంటిన్యూ చేయాలని భావిస్తున్నాడు.

# పొయెటిక్ లవ్ స్టోరీగా 'కాలమేగా కరిగింది'

వినయ్ కుమార్ శ్రావణి మజ్జరి , అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'కాలమేగా కరిగింది' . ఈ సినిమాను మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన 'కాలమేగా కరిగింది' ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న రిలీజ్ కు రెడీ అవుతోంది. శనివారం ఈ సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేశారు.'కాలమేగా కరిగింది' ట్రైలర్ ను గమనిస్తే... ఇదో ఫీల్ గుడ్ లవ్ స్టోరీ అని తెలుస్తోంది. గత జ్ఞాపకాలను వెతుక్కుంటూ ఓ యువకుడు తన పాఠశాల బాట పట్టడమే ఈ చిత్రంలోని ప్రధానాంశం. ఫణి, బిందు విద్యార్థులుగా ఉన్నప్పటి నుంచి ప్రేమికులు. అమాయకత్వం నిండిన స్వచ్ఛమైన ప్రేమ వారికి ఎంతో సంతోషాన్నిస్తుంది. తమ ప్రేమే లోకంగా జీవిస్తుంటారు





ఇద్దరు. కలహాలే లేని ఈ ప్రేమ కథను కాలం విడదీస్తే ఆ జ్ఞాపకాలు వెతుక్కుంటూ కథానాయకుడు ఫణి ప్రయాణం సాగిస్తాడు. బిందుతో కలిసి చదువుకున్న స్కూల్, తామిద్దరు మాట్లాడుకున్న ప్లేస్ లు...అన్నింటిలో ప్రేమను గుర్తుల్ని పోగేసుకుంటాడు. ఈ ప్రేమికులు తిరిగి ఎలా కలిశారు అనేది ట్రైలర్ లో ఆసక్తిని కలిగించింది. ఈ ప్లెజంట్ లవ్ స్టోరీని పొయెటిక్ గా అందంగా రూపొందించారు దర్శకుడు శింగర మోహన్. గుడప్పన్ బ్యూటిఫుల్ మ్యూజిక్ ట్రైలర్ లో ఆకట్టుకుంది.

# శారీరకంగా వేధించాడు.. బ్రేకప్‌పై మౌనం వీడిన ముద్దుగుమ్మ



ప్రముఖ నటి ఎరికా ఫెర్నాండెజ్ తన నటనతో సినీ ఇండస్ట్రీతో మంచి గుర్తింపును సంపాదించుకుంది. 'కసౌతి జిందగీ కి 2'లో ఎరికా ఫెర్నాండెజ్ ప్రేరణ పాత్రను పోషించింది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఎరికా ఫెర్నాండజ్ సినీ ఇండస్ట్రీకీ దూరంగా ఉంది. ఆమె దుబాయ్ లో స్థిరపడి చాలా ఏళ్లు అయింది. తమిళంతో పాటు కన్నడ, హిందీ భాషల్లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ అందాల భామ.. ఆది సాయి కుమార్ నటించిన 'గాలిపటం'చిత్రంతో తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించింది. ఆమె మళ్లీ ఎప్పుడు తెరపైకి వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల ఎరికా ఫెర్నాండెజ్ శార్దుల్ పండిట్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రిలేషన్ షిప్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె తన భాగస్వామి నుంచి శారీరకంగా వేధింపులను ఎదుర్కొన్నానని వెల్లడించింది. ఆ రోజులను తాను ఇంకా మర్చిపోలేదని ఎరికా ఫెర్నాండెజ్ చెప్పింది.తెలుగు స్టార్ హీరోయిన్‌ను ఘోరంగా అవమానించిన నయనతారఎరికా ఫెర్నాండెజ్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.."నేను చాలా వైలెంట్ రిలేషన్ షిప్ అనుభవించాను. శారీరకంగా ఎన్నో వేధింపులను కూడా ఎదుర్కొన్నాను. కానీ ఆ సమయంలో ఈ విషయం గురించి బయటికి చెప్పాలి అనుకోలేదు. ఎందుకంటే నటిగా ఉన్నప్పుడు ప్రతీదీ వార్తగా మారుతుంది. పోలీసుల వద్దకు వెళ్తే.. అది మీడియా అంతటా వ్యాపిస్తుంది. ఆపై మీడియా పదునైన ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వస్తుంది. నేను పోలీసుల వద్దకు వెళ్తే ఫలితం ఎలా ఉంటుదో నాకు తెలియదు. న్యాయవ్యవస్థపై నాకు అంత నమ్మకం లేదు.

# 'గుండెజారి గల్లంతయ్యిందే'.. ఇప్పుడు ఎందుకిలా..


పుష్కరకాలం క్రితం జరిగిపోయిన విషయం గురించి బాడ్మింటన్ స్టార్ గుత్తా జ్వాలా తాజాగా స్పందించారు. నితిన్ హీరోగా నటించిన చిత్రం 'గుండెజారి గల్లంతయ్యిందే' చిత్రంలో ఆమె ఓ పాటలో కనిపించి సందడి చేశారామె. విజయ్‌కుమార్ కొండా దర్శకత్వం వహించారు. నితిన్‌తో ఉన్న స్నేహం కొద్దీ ఆమె స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఆ పాట చేయడం గురించి వైరల్ కామెంట్స్ చేశారు. ఆమె మాట్లాడుతూ "నితిన్ నాకు మంచి స్నేహితుడు. ఓ సారి మేమంతా పార్టీలో ఉన్నప్పుడు తన సినిమాలో స్పెషల్ సాంగ్ ఉందని, అందులో డ్యాన్స్ చేయమని అడిగాడు. ఆలోచించి ఓకే చెప్పా. దానిని నేను సీరియస్‌గా తీసుకోలేదు. మూడు నెలల తర్వాత తను మళ్లీ నన్ను కలిశాడు. పాట ఫైనల్ చేశామని చెప్పాడు. నేను చేయలేనని చెప్పా. దానికి తను ఒప్పుకోలేదు. పట్టుబట్టాడు. తన కోసమే తప్పక అంగీకరించా. ఆ పాట వల్ల జరిగిన మంచి ఏదైనా ఉందంటే.. అప్పటి వరకూ నితిన్ నటించిన చాలా సినిమాలు సరిగ్గా



ఆడలేదు. నేను భాగమైన 'గుండెజారి గల్లంతయ్యిందే' సూపర్ సక్సెస్ అయింది. నేషనల్ మీడియాలో కూడా ఆర్టికల్స్ వచ్చాయి. 'నీ వల్లే నా సినిమాకు నేషనల్ మీడియాలోనూ ప్రమోషన్స్ జరుగుతోంది' అని నితిన్ అనేవాడు. నాలుగురోజుల పాటు షూట్ చేశాం. ఇప్పుడు దాని గురించి మాట్లాడాలంటే కాస్త ఇబ్బందిగా ఉంటుంది" అని నవ్వుతూ చెప్పారామె.ఇంకా ఆమె చెబుతూ "నితిన్ సినిమాలో యాక్ట్ చేయడాని కంటే ముందు నాకు ఎన్నో సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. మన సినిమాల్లో యాక్ట్ చేయాలంటే అమ్మాయి తెల్లగా ఉంటే చాలు. బ్యాడ్మింటన్‌లో రాణిస్తోన్న సమయంలో నాకు సినిమా అవకాశాలు, నో చెప్పడం కూడా జరిగింది. సినిమా అనేది నేను ఎప్పుడూ ఊహించలేదు. ఇండస్ట్రీలో నాకెంతో మంది స్నేహితులు ఉన్నారు. ఇండస్ట్రీలో ఉంటే ఎలా ఉండాలో వారిని చూస్తే అర్థమైంది. నేను వారిలా ఉండలేను. సినిమాల్లో ఉండాలంటే ఎంతో మారాలి. సిగ్గు అనేది ఉండకూడదు. ఎన్నో విషయాల్లో సర్దుకుపోతూ ఉండాలి.

# తెలుగు స్టార్ హీరోయిన్‌ను ఘోరంగా అవమానించిన నయనతార

నయనతారను లేడీ సూపర్ స్టార్ అంటారు. పొగరులో, అహంకారంలో, కళ్లు నెత్తికెక్కడంలో, తనొక రాకుమారి అని భ్రమించడంలో ఆమె సూపర్ స్టార్. తన ప్రవర్తనతో ఎంతో మంది అభిమానులను సినీతారలు సంపాదించుకుంటారు. కానీ తన అసహ్యకరమైన ప్రవర్తన, అహంభావంతో తనకున్న అభిమానులను కూడా దూరం చేసుకోవడంలో నయనతార



ముందుంటుంది. ఏం చూసుకొని మిడిసిపడుతోంది.. ఏం చేసుకొని ఎగిరెగిరి పడుతోందంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా, మీడియాలో ఎన్నిసార్లు వార్తలు వచ్చినా తన ప్రవర్తనను ఏమాత్రం మార్చుకోని నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. దక్షిణాదిలోనే టాప్ హీరోయిన్ గా చెలామణి అయిన మీనాను దారుణంగా అవమానించింది.కనీసం మాట కూడా మాట్లాడలేదువాస్తవానికి మీనా చేసిన సినిమాలు, సూపర్ హిట్లతో పోల్చుకుంటే నయనతార స్థాయి చాలా తక్కువ. నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉంటుంది. కనీసం స్టేజీమీదకు వచ్చిన మీనాను నయనతార కనీసం ఒక్క మాట కూడా పలకరించలేదంటే ఆశ్చర్యపోతారు. అంతేకాదు.. పక్కపక్కనే ఉండి ఫొటోలు దిగినా కూడా మాట్లాడలేదంటే ఎంత పొగరుతో మిడిసిపడుతుందో నయనతారను చూస్తే అర్థమైద్ది. సుందర్ సి దర్శకత్వంలో నయనతార మూకుత్తి అమ్మన్2 సినిమా చేయబోతోంది. దీనికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగితే కేంద్ర మంత్రి ఎల్ మురుగన్, అలనాటి తారలు ఖుష్ బూ, మీనాతోపాటు రెజీనా కసాండ్రా, కేఎస్ రవికుమార్, యోగిబాబు, గణేష్, హిప్ హిప్ ఆదితోపాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఖుష్ బూ, మీనా కలిసి స్టేజీమీదకు రాగా నయనతార ఖుష్ బూను కౌగిలించుకుంది.

# అమ్మాయి హత్యకు కారకులు ఎవరు ..

రుషి కిరణ్ శ్వేత రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా 'ది సస్పెక్ట్' టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. రాధాకృష్ణ దర్శకుడు. ఈ నెల 21న ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర మరియు తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ "ప్రొడ్యూసర్ కిరణ్ ఎప్పటినుంచో స్నేహితులు. ఆయన ఈ సినిమాను ప్రొడ్యూస్ చేయడమే కాదు మంచి క్యారెక్టర్ లో నటించారు. పెద్ద సినిమాలు జీరో కలెక్షన్స్ చేసినవి ఉన్నాయి. చిన్న చిత్రాలు అద్భుతంగా ఆదరణ పొందినవీ ఉన్నాయి. ది సస్పెక్ట్ సినిమా చిన్న చిత్రాల్లో పెద్ద విజయం సాధించాలి. ఈ సినిమా విజయం సాధిస్తే రాధాకృష్ణ లాంటి దర్శకులకు మరిన్ని అవకాశాలు వస్తాయి" అన్నారు . నిర్మాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ "సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ది సస్పెక్ట్ సినిమాతో ఆ కల నెరవేరింది. రాధాకృష్ణ




చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. రాధాకృష్ణే ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు. ది సస్పెక్ట్ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నా" అన్నారు.దర్శకుడు రాధాకృష్ణ మాట్లాడుతూ " చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా పడే కష్టం ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్ గా రూపొందించాం. ఒక అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో సాగే చిత్రమిది. కొత్త ఆర్టిస్టులైనా ఎంతో అనుభవం ఉన్న వారిలా బాగా యాక్ట్ చేశారు.

# సమంత ఇదంతా ఎప్పుడు చేసింది..



సమంత తన సొంత బ్యానర్ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్న తొలి చిత్రం 'శుభం' ఈ సినిమా చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది. వసంత్ మరిగంటి రాసిన ఈ కథను 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్నారు.త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మృదుల్ సుజిత్ సేన్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు.


# డాడీ ప్లేస్ భర్తీ చేయబోతున్న స్టార్ డాటర్





పాలిటిక్స్, బిజినెస్ తర్వాత వారసులు ఎక్కువగా ఉండేది సినిమా రంగంలోనే! అయితే ఈ మూడు చోట్ల కూడా కఠోర శ్రమ చేసే వారే విజయంవఘంలోకి అడుగుపెడతారు. కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ డాటర్ కూడా ఇప్పుడు తండ్రి అడుగు జాడల్లో సినిమా రంగంలోకి అడుగు పెట్టబోతోంది. చిత్రం ఏమంటే... ఇటీవలే సుదీప్ తన తాజా చిత్రం ప్రమోషన్స్ టైమ్ లో 'తాను సినిమా రంగం నుండి వైదొలంగుతాన'ని చెప్పాడు. మరీ ముఖ్యంగా నటనకు స్వస్తి చెబుతానన్నాడు. అతను నటించిన 'మ్యాక్స్' (%మీఖఇ%) సినిమా ప్రమోషన్స్ లో సుదీప్ ఈ మాట చెప్పాడు. నిజానికి తాను అలసిపోలేదని, కానీ ఏదో ఒక రోజు రిటైర్మెంట్ ప్రకటించాల్సిందే కదా! అంటూ మాట్లాడాడు. అయితే అతని విరమణ వార్త వైరల్ అయిన నేపథ్యంలో సుదీప్ తన నిర్ణయాన్ని మార్చుకోవచ్చని కొందరు సన్నిహితులు చెబుతున్నారు. సుదీప్ యధాలాపంగా అన్న ఆ మాటలను మరీ అంత సీరియస్ గా తీసుకోనక్కర్లేదని, అతనికి ఏమంత వయసు మీద పడలేదని అభిమానులూ అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉంటే... సుదీప్ ను రీప్లేస్ చేసే పని అతని కూతురు సాన్వీచేయబోతోంది. నిజానికి సాన్వీకి తాను 'సుదీప్ డాటర్' అనే ట్యాగ్ లైన్ వేసుకోవడం ఇష్టం ఉండదు. తనకంటూ ఓ గుర్తింపు లభించాలని, తన వ్యక్తిగత ప్రతిభను జనాలు గుర్తించాలని కోరిక. ఆ ఉద్దేశ్యంతోనే కొన్ని నెలల పాటు హైదరాబాద్ లోనే ఫిల్మ్ మేకింగ్ అండ్ యాక్టింగ్ కు సంబంధించిన వర్క్ షాప్ లోనూ పాల్గొన్నదట. సాన్వీకి కేవలం నటిగా మారాలనో, హీరోయిన్ అయిపోవాలనో కోరిక లేదట. తాను చాలా లావుగా ఉంటానని, తెర మీద అందంగా కనిపించడం కోసం కొద్ది రోజులుగా డైటింగ్ చేస్తున్నానని తెలిపింది. నటనకు ప్రాధాన్యం ఉన్న ఏ పాత్ర అయినా చేస్తానని చెబుతున్న సాన్వీ కెమెరా ముందే కాకుండా వెనుక తాపత్రయపడుతోంది.

# లూసిఫర్ 2 వాయిదా.. దర్శకుడు కామెంట్



మోహన్‌లాల్ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్' పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా వాయిదా పడిందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. దీనిపై పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు. ఆ రూమర్స్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారు. లైకా ప్రొడక్షన్ బ్యానర్‌పై ఈ సినిమా విడుదల కానుంది. అయితే కొన్ని కారణాల వల్ల ఆ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేయడం లేదంటూ సోషల్ మీడియాలో కొందరు పోస్ట్‌లు పెట్టారు.వీటికి పరోక్షంగా పృథ్వీరాజ్ స్పందిస్తూ "ఇది సరైన సమయం.. అందరూ చాలా జాగ్రత్తగా ఉండండి.

విలన్ మీ కోసం వచ్చేస్తున్నాడు. తాను సిద్ధంగా లేదని ఒప్పించడానికి విలన్ ప్రయత్నిస్తున్నాడు. అది అతడి గొప్ప ట్రిక్" అని రాసుకొచ్చారు. 'లూసిఫర్'కు కొనసాగింపుగా వస్తున్న చిత్రమిది. మార్చి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకుంది. 2గంటల 59 నిమిషాల నిడివితో గల ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656